teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 364 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 7 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధమైన "రాపిడో"

### రాపిడోలో VOTE NOW కోడ్ ద్వారా ఓటర్లకు ఉచిత ప్రయాణం

హైదరాబాద్, మే 06 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు ఓటింగ్ హక్కుల వినియోగంపై సమాచారాన్ని ప్రచారం చేయడం చేస్తున్నాయి. ఓటర్లను ఉచితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించడంలో భాగంగా రైడ్-షేరింగ్ యాప్ రాపిడో రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధమైంది. మే 13న ఎన్నికల రోజున హైదరాబాద్‌తో

మిగతా 2 లో





## పదేళ్ల నిజం కేసీఆర్ పాలన

### పదేళ్ల విషం బీజేపీ, వంద రోజుల అబద్ధం కాంగ్రెస్ పాలన

### కాంగ్రెస్, బీజేపీలపై కేటిఆర్ విమర్శలు

తెలంగాణ బ్యూరో, మే 06 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) దూకుడు పెంచింది. ఓ వైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోవైపు కేటీఆర్, హరీష్ రావు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాక్యలు చేశారు. పదేళ్ల నిజం కేసీఆర్, పదేళ్ల విషం బీజేపీ, వంద రోజుల అబద్ధం కాంగ్రెస్ అంటూ విమర్శించారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలుచేశారు. ఎంపీగా బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. పదేళ్ల నిజం కేసీఆర్, పదేళ్ల విషం బీజేపీ, వంద రోజుల అబద్ధం కాంగ్రెస్ అని మోసాలతో గెలిచారంటూ విమర్శించారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే కాంగ్రెస్ హామీలు అమలవుతాయని కేసీఆర్ తెలంగాణ రాజకీయాలను

మిగతా 2 లో



## అమిత్ షా వీడియో మార్ఫింగ్‌పై స్పందించిన హైదరాబాద్ సీపీ

### మీడియాలో సర్కులేషన్

### ఫిర్యాదుపై 27 కేసులు నమోదు

ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ డీటెయిల్స్

వారికి కావలసిన వివరాలు అందించామని వెల్లడి

ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం

.. వివరాలు 2లో



# రైతుకు భరోసా

పంటల నష్ట పరిహారానికి 15కోట్ల

81లక్షల 41వేల రూ. విడుదల

ఈ మేరకు ఉత్తర్వుల జారీ చేసిన సర్కార్

మరోవైపు రైతు వ్యవసాయశాఖ భరోసా నిధులు విడుదల

ఐదు ఎకరాలు పైబడిన రైతులకు ఫండ్స్ రిలీజ్

హైదరాబాద్, మే 06 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు రూ. 15కోట్ల 81లక్షల 41వేల రూపాయలను విడుదల చేస్తూ ఉత్తర్వుల జారీ చేసింది. ఈ ఏడాది మార్చి 16 నుంచి 21తేదీ వరకు కురిసిన అకాల వర్షాలతో పెద్ద ఎత్తున పంటలకు నష్టం వాటిల్లింది. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెద్దఎత్తున నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. మొత్తం 10 జిల్లాల్లో వర్షాలతో అన్నదాతలు నష్టపోయారు. మరోవైపు రైతు భరోసా నిధులు విడుదల చేసింది వ్యవసాయశాఖ. ఇప్పటి వరకు ఐదు ఎకరాలలోపు వారికి నిధులు విడుదల చేసిన సర్కార్ సోమవారం ఐదు ఎకరాలు పై బడిన రైతులకు ఫండ్స్ రిలీజ్ చేసింది. రైతు భరోసా కోసం రూ. 2 వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది రేవంత్ సర్కార్.





## రేవంత్ రెడ్డిపై కేసిఆర్ ఘాటు వాఖ్యలు

### కాంగ్రెస్ అసమర్థ పాలన అంటూ ఫైర్

తెలంగాణ బ్యూరో, మే 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి రేవంత రెడ్డిపై ఘాటు కామెంట్స్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ఇప్పుడు మర్లవడ్డదన్నారు. రైతుబంధు

మిగతా 2 లో



ఎక్స్ ప్రెస్ టికెట్ పాస్ దారులకు

## టిఎస్ఆర్టిసి శుభవార్త

డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించే వెసులుబాటు కల్పించిన ఆర్టిసి

రూ.20 కాంబినేషన్ టికెట్‌తో డీలక్స్ బస్సుల్లో ప్రయాణం

హైదరాబాద్, మే 06 (తీన్మార్ న్యూస్): ఎక్స్ ప్రెస్ మంత్లీ సీజన్ టికెట్ పాస్ దారులకు తెలంగాణ ఆర్టీసీ భారీ శుభవార్త తెలిపింది. ఈ పాస్ కలిగి ఉన్న వారు ఇప్పటి వరకు కేవలం ఎక్స్ ప్రెస్, అర్డినరి బస్సుల్లో మాత్రమే ప్రయాణించడానికి వీలుండేది. తాజాగా ఆర్టీసీ ఈ పాస్ కలిగి ఉన్న వారు డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించే వెసులుబాటును

మిగతా 2 లో



## టీఎస్ ఎప్ సెట్ పరీక్షకు నిమిషం నిబంధన అమలు

తొలిసారిగా అమలుచేయనున్న బయోమెట్రిక్, ఫేషియల్ అటెండెన్స్

హైదరాబాద్, మే 06 (తీన్మార్ న్యూస్): ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ ఎప్ సెట్ -2024 మంగళవారం నుంచి ప్రారంభం కానున్నది. ఈ పరీక్షకు నిమిషం నిబంధన అమలు చేయనున్నారు. నిర్ణీత సమయానికి నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించబోమని అధికారులు ప్రకటించారు. ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరించిన అవెన్యూ కోర్టు

### నిరాకణతో పాటు పిటిషన్లను తిరస్కరిస్తూ కోర్టు తుది తీర్పు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చేందుకు రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన పిటిషన్లపై బెయిల్‌ను నిరాకరిండంతో పాటు పిటిషన్లను తిరస్కరిస్తూ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా తుది తీర్పును వెల్లడించారు. ఈడీ, సీబీఐ కేసుల్లో పిటిషన్ దాఖలు చేయగా వాటిని తిరస్కరించింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్న విషయం తెలిసిందే.

న్యూ ఢిల్లీ, మే 06 (తీన్మార్ న్యూస్): అయితే, స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని కవిత తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకార్ బెయిల్‌కు అర్హత ఉందని తెలిపారు. ఆధారాలు లేకుండానే అరెస్టు చేశారని, అరెస్టు సరైన కారణాలు లేవని న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, సీబీఐ, ఈడీ కవితకు బెయిల్ ఇవ్వొద్దని.. దర్యాప్తును ప్రభావితం చేస్తారని వాదనలు వినిపించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు బెయిల్‌ను తిరస్కరిస్తూ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. మద్యం పాలసీ కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.



## ఆలిని ఏలుకోనోడు దేశాన్ని ఎలా పాలించగలుగుతాడు

అభివృద్ధి చేపట్టని బండి సంజయ్ కు ఓటెందుకేయాలి..? ప్రధాని మోదీ, బండి సంజయ్ పై సీపీఐ నేత నారాయణ విమర్శలు



తెలంగాణ బ్యూరో, మే 06 (తీన్మార్ న్యూస్): భారత ప్రధాని మోదీపై విమర్శలు చేశారు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ. ఆలిని ఏలుకోనోడు దేశాన్ని ఎలా పాలించగలుగుతాడని విమర్శించారు. నరేంద్ర మోడీకి వివాహ వ్యవస్థపై గౌరవం లేదని అన్నారు. తాళి కట్టిన భార్యను వదిలేసినోడు విలువల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మోడీ చెప్పేవన్నీ

మిగతా 2 లో

## తెలంగాణ బీజేపీకి టిడీపీ మద్దతు

### మద్దతు ప్రకటించిన టీటీడీపీ పొలిట్ బ్యూరో అరవింద్ కుమార్

### టీడీపీ ఓటు బ్యాంకు బీజేపీకి మళ్లే విధంగా కృషి చేయాలి :అరవింద్

హైదరాబాద్, మే 06 (తీన్మార్ న్యూస్): ఏపీలో సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం - బీజేపీ - జనసేన ఎన్డీఏ కూటమిగా ఏర్పడిన

మిగతా 2 లో

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రాహుల్ గాంధీని ప్రధాని కావాలి

జీఎస్టీ పేరుతో బీజేపీ పేదల నడ్డి విరుస్తున్నదంటూ విమర్శలు

మత రాజకీయాలతో హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెడుతుంన్నదని ఆరోపణలు

ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క వాఖ్యలు



కొత్తగూడ, మే 06 (తీన్మార్ న్యూస్): మోడీ ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని అనుసరిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తుంది, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో

మిగతా 2 లో

## ఎక్స్ ప్రెస్ టికెట్ పాస్ దారులకు టిఎస్ఆర్టిసి శుభవార్త



### మొదటి పేజీ తరువాయి

కల్పించింది. రూ.20 కాంబినేషన్ టికెట్ తీసుకుని డీలక్స్ బస్సుల్లో వారు ప్రయాణించవచ్చు. ఎక్స్ ప్రెస్ పాస్ దారులకు మాత్రమే ఈ సదుపాయం వర్తిస్తుందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా తెలిపారు. కాగా ఈ కాంబినేషన్ టికెట్ సదుపాయాన్ని వినియోగించుకుని డీలక్స్ బస్సుల్లో ప్రయాణించాలని సంస్థ కోరుతోంది. 100 కిలోమీటర్ల పరిధిలో జారీ చేసే ఈ పాస్ కావాలనుకునే వారు టీఎస్ఆర్టీసీకి చెందిన స్థానిక బస్ పాస్ కౌంటర్లను సంప్రదించాలని సూచించారు. తాజా నిర్ణయంతో మంత్లీ పాస్ వాడే వారికి భారీ ఉపశమనం కలిగినట్లైంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్రీ బస్ వల్ల ఎక్స్ ప్రేస్ బస్సుల్లో నిలబడటానికి కూడా చోటు దొరకడం లేదు.

## రేవంత్ రెడ్డిపై కేసిఆర్ ఘాటు వాఖ్యలు

### మొదటి పేజీ తరువాయి

పోయిన నెల 9 తారీకు లోపల సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రైతుల ఖాతాల్లో వేస్తానన్నారు ఏమైందని ప్రశ్నించారు. మీ ఖాతాల్లో డబ్బులు పడ్డాయా మరీ.. అని రైతుల్ని అడిగారు. ఎవడన్నా రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇస్తడా, లేకుంటే కోతలు కోసేటప్పుడు ఇస్తడ అని రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. పంటలు కోసుడు అయిపాయే పంట రానే వచ్చే, ఇప్పుడు జోకుతుండ్రు కూడా అన్నారు. నాటు వేసేటప్పుడు ఇస్తడా? జోకేటప్పుడు ఇస్తడా? అని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనను ఏమనాలి.. అంటూ కేసీఆర్ కాంగ్రెస్ పాలనపై ఫైర్ అయ్యారు.

## టీఎస్ ఎప్ సెట్ పరీక్షకు నిమిషం నిబంధన అమలు

### మొదటి పేజీ తరువాయి

ఆన్ లైన్‌లో ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఈ పరీక్షకు మొత్తం 3,54,803 మంది స్టూడెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈనెల 7, 8 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ లో 1,00,260 మంది స్టూడెంట్లు ఎగ్జామ్స్ రాయనున్నారు. వారికోసం 135 ఎగ్జామ్ సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 9,10,11 తేదీల్లో జరిగే ఇంజినీరింగ్ స్ట్రీమ్ కు 2,54,543 మంది అటెండ్ కానుండగా వారికోసం166 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్ట్ సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సెకండ్ సెషన్ లో ఎగ్జామ్ జరగనున్నది.

పరీక్ష టైమ్‌కు గంటన్నర ముందు నుంచే స్టూడెంట్లను సెంటర్‌లోకి అనుమతిస్తారు. విద్యార్థులకు బయోమెట్రిక్ తో పాటు తొలిసారిగా ఫేషియల్ అటెండెన్స్ తీసుకోనున్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు 216 మంది అబ్జర్వర్లను నియమించారు. కాగా, ఈ సంవత్సరం ఎప్ సెట్ కు 54 ఏండ్ల మహిళ కూడా దరఖాస్తు చేసుకోవడం విశేషం.

**గంట ముందే సెంటర్‌కు రావాలి**

**విజయకుమార్ రెడ్డి, ఎప్ సెట్ కో కన్వీనర్**

విద్యార్థులు పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయానికి కనీసం గంట ముందు చేరుకోవాలి. కరెక్ట్ టైమ్ కు సెంటర్ కు వస్తే విద్యార్థులకు టైమ్ లాస్ అయ్యే అవకాశం ఉంది. సెంటర్ లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను, సెల్ ఫోన్లను అనుమతించడం లేదు. విద్యార్థులు వాటర్ బాటిల్స్ తీసుకురావద్దు. సెంటర్ లోనే మంచినీళ్లు అందిస్తాం.

## ఆలిని ఏలుకోనోడు దేశాన్ని ఎలా పాలించగలుగుతాడు



### మొదటి పేజీ తరువాయి

అబద్దాలే. అతడిని మించిన అబద్దాలకోరు మరొకరులేరని ఫైర్ అయ్యారు. అబద్దాలకోరు మోదీని, బీజేపీని ఇంటికి సాగనంపాలని అన్నారు. మతోన్మాద ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీని ఓడించాలని కోరారు. హిందువులు, మైనార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా దళితులు, మైనార్టీలు, మేధావులపై దాడులు, హత్యలు జరిగాయని అన్నారు. అనేకమంది మేధావులను నిర్బంధించి బీజేపీ ప్రభుత్వం జైల్లో పెట్టించిందని విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, అభివృద్ధి పనులు చేపట్టని బండి సంజయ్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. కరీంనగర్ ను అభివృద్ధి చేయని బండి సంజయ్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును, ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు.

## రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధమైన "రాపిడో"

### మొదటి పేజీ తరువాయి




సహా కరీంనగర్, ఖమ్మం, వరంగల్ నగరాల్లో ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయని సంస్థ పేర్కొంది. ఎన్నికల రోజున, ఓటర్లు రాపిడో యాప్ లో "%ుూజు చీూఔ%" అనే కోడ్ ను ఉపయోగించి ఉచిత రైడ్ ను పొందవచ్చని ,ఓటు శాతాన్ని పెంచుకునేందుకు అన్ని విధాలా పని చేస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా 100 నగరాల్లో ఈ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. వికలాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే మార్గంలో రవాణా సదుపాయం లేకుండా తమ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.

# పదేళ్ల నిజం కేసీఆర్ పాలన

### మొదటి పేజీ తరువాయి

శాసించే రోజులు మళ్లీ వస్తాయని కేటీఆర్ చెప్పారు. సోమవారం కేటీఆర్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. సిరిసిల్లలో నిర్వహించిన ప్రచారంలో కేటీఆర్ మాట్లాడుతూ పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం పేదల రక్తం పీల్చి కోట్లాది రూపాయలు వసూలు చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్‌పై పన్నుల రూపంలో గత పదేళ్లలో రూ.30 లక్షల కోట్లు వసూలు చేశారని వ్యాపార వర్గాలకు రూ.14.5 లక్షల కోట్లు రుణమాఫీ చేశారని ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బీజేపీకి సవాల్ విసిరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను 10 నుంచి 12 సీట్లలో గెలిపిస్తే 6 నెలల్లో కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే స్థితికి వస్తారంటూ కేటీఆర్ జోస్యం చెప్పారు.



**బీజేపీ నేతలు కిషన్ రెడ్డి,**
**బండి సంజయ్‌లకు కేటిఆర్ సవాల్**
**అదానీ, అంబానీలకు 14లక్షల కోట్ల**
**రుణమాఫీ చేసింది నిజం కాదా..?**
**తప్పని నిరూపిస్తే రేపే రాజీనామా చేస్తా : కేటిఆర్**

రాజన్న సిరిసిల్ల, మే 06 (తీన్మార్ న్యూస్): బీజేపీ నేతలైన కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన సవాల్ విసిరారు. సోమవారం సిరిసిల్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ మాట్లాడారు. బీజేపీ పది ఏళ్లలో రూ.30 లక్షల కోట్లు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి తీసుకుని పెట్రోల్ బంక్ కు పోతే ముక్కు పిండి వసూలు చేశారని అన్నారు. పదేళ్లలో నరేంద్ర మోడీ పేదవాళ్ల రక్తం పీల్చి రూ. 30 కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు. అందులో రూ.14 లక్షల కోట్లు వాళ్ల దోస్తులు అదానీ, అంబానీలకు రుణమాఫీ చేశారని అన్నారు. నేను చెప్పిన ఈ మాటలు తప్పని కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీలో ఎవరైనా నిరూపించగలిగితే రేపు తెల్లవారేసరికి తెలంగాణ తల్లి సాక్షిగా నా రాజీనామాను బీజేపీ నాయకుల మొకాన కొడుతా అని సవాల్ విసిరారు. 30 లక్షల కోట్లు కాకులను కొట్టి గద్దలను కొట్టినట్లు పేదలను పీడిచ్చి పెద్దవాళ్లకిచ్చిండు నరేంద్ర మోడీ అంటూ కేటీఆర్ సిరిసిల్లలో మోడీపై మండిపడ్డారు.

## తెలంగాణ బీజేపీకి మద్దతు ప్రకటించిన టిడీపీ

BJP

### మొదటి పేజీ తరువాయి

విషయం తెలిసిందే. అయితే తెలంగాణలో కూడా బీజేపీ పార్టీకి తెలుగుదేశం మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టీటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, రాష్ట్ర కీలక నేతలు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలుగుదేశం ప్రధాన కార్యాలయంలో ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. టీటీడీపీ నేతలతో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత చింతల రామచంద్రారెడ్డి చర్చించారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై మాట్లాడారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో టీటీడీపీ బీజేపీకి మద్దతిస్తున్నట్లు చింతల రామచంద్ర రెడ్డి తెలిపారు. అభివృద్ధి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మాదిరిగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పనిచేస్తున్నారని అన్నారు. ఎలాంటి భేషజాలు పెట్టుకోకుండా టీడీపీ నేతలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు బీజేపీకి సహకరించాలని కోరారు. తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకు బీజేపీకి మళ్లే విధంగా కృషి చేయాలని అన్నారు. టీడీపీ ఓటు బ్యాంకు ఇతర పార్టీలకు మళ్లకుండా చూడాలని అన్నారు. ఈ ఎన్నికల్లో వేరే పార్టీలకు ఓటు వేస్తే తమ రెండు పార్టీలకు కూడా నష్టమేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి కిషన్ రెడ్డికి టీడీపీ నేతలు ఇస్తున్న మద్దతు శుభ పరిణామమని అన్నారు. ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కేడర్ కూడా భారీగా పాల్గొనాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ సభ తెలంగాణకు దశా, దిశా, దిక్సూచిని సూచిస్తుందని చింతల రామచంద్ర రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, సీనియర్ నేతలు సాయిబాబా, కాట్రగడ్డ ప్రసూన, శ్రీపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రాహుల్ గాంధీని ప్రధాని కావాలి

### మొదటి పేజీ తరువాయి

భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొత్తగూడ, గంగారం మండలాల్లో మంత్రి సీతక్కతో పాటు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పర్యటించారు. ముందుగా గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంజేడు ముసులమ్మ దేవాలయం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దాదాపు 200 కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లడుతూ పది సంవత్సరాల బీజేపీ పార్టీ మోడీ పాలనలో దేశంలోని ప్రభుత్వ రంగాలను అమ్మకాలకు పెట్టి మోడీ దోస్తులు అయిన అంబానీ, అదానిలకు దోచిపెడుతుందని అన్నారు. కనీసం పేదలు వాడే అటువంటి నిత్యావసర వస్తువుల పై కూడా జీఎస్టీ రూపంలో పన్నులు వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తుందని దువ్వబట్టారు. బీజేపీ నాయకులు దేశ ప్రజల బలహీనతను వాడుకుంటూ దేవుడిని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు చేస్తూ హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెడుతుందని వాపోయారు. భారత దేశం అంటేనే లౌకిక రాజ్యం అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాన్ని తుడిచిపెట్టడానికి రాజ్యాంగం మార్చేందుకు మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తుంది దేశం అంతా కాంగ్రెస్ గాలి వీస్తుంది కేంద్రంలో కాంగ్రెస్ పాలన రాబోతుంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నాడని భరోసా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటిలను ప్రజలు ఆదరిస్తున్నారని ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తూ కారు కూతలు కుస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే ఆరు గ్యారంటీలతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలువబోతున్నారని మీ అమూల్యమైన ఓటు చేతు గుర్తుకి వేసి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్, కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు,సీనియర్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి, లావణ్య వెంకన్న, బ్లాక్ అధ్యక్షుడు మొగిలి, జడ్పీటీసీ లు పుల్సాము పుష్పలత శ్రీనివాస్, ఈసం రమ సురేష్, ఎంపీపీ విజయ రూప్ సింగ్,యూత్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్లు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అమిత్ షా వీడియో మార్ఫింగ్‌పై స్పందించిన హైదరాబాద్ సీపీ

హైదరాబాద్, మే 06 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్‌పై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. ఫేక్ వీడియోకు సంబంధించి సోషల్ మీడియాలో సర్కులేషన్‌పై అందిన ఫిర్యాదు నేపథ్యంలో మొత్తం 27 కేసులు నమోదు చేసినట్లు తెలపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసామని వారు కండిషన్ బెయిల్‌పై బయటకు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళ దగ్గర నుంచి సెల్ ఫోన్స్, లాప్టాప్స్ సీజ్ చేశామన్నారు. ట్విట్టర్‌కు లెటర్ పెట్టి వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. మొదట ఇక్కడ నుంచే స్టార్ట్ అయినట్లు వివరాలు వచ్చాయని దానిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. ఇదే కేసులో ఢిల్లీ పోలీసులు తమను కలిశారని ఇక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ అడిగారన్నారు. వారికి కావలసిన వివరాలు అందించామని వెల్లడించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఆయన మాట్లడుతూ కేసు దర్యాప్తులో ఉందని అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీస్ ఇస్తామని చెప్పారు. అందుకు సంబంధించి లీగల్ ప్రొసీడింగ్స్ ఫాలో అవుతున్నామన్నారు. ఈ కేసులో నిందితులు ఎన్ని ఆధారాలు ధ్వంసం చేసినా తాము కష్టపడి ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు, నాయకులు చట్టానికి ఎవరైనా సమానమే అని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# పార్టీ మారిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లను నేనే కాంగ్రెస్ లోకి పంపించాను

**వాళ్లంతా నా మనుషులే నా కోవర్టులే**

**బీఆర్ఎస్ పార్టీ మారిన నేతలపై మాజీ మంత్రి మల్లారెడ్డి వాఖ్యలు**

మేడ్చల్, మే 06 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మేడ్చల్ జిల్లా లో పార్టీ మారిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లను తానే కాంగ్రెస్ లోకి పంపించానని అన్నారు. వాళ్లంతా తన మనుషులేనని తన కోవర్టులేనని చెప్పారు. వాళ్ళంతా కాంగ్రెస్ లో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కోసమే పనిచేస్తారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత వారంతా బీఆర్ఎస్ లో చేరతారన్నారు. బోయిన్ పల్లిలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో మల్లారెడ్డి ఈ కామెంట్స్ చేశారు. రోజు రోజుకి బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతుందన్నారు మల్లారెడ్డి. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని చెప్పారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణ రావు, వివేకనంద గౌడ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఉప ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

## మారుతున్న తల్లిదండ్రుల ఆలోచనలు

దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సర్వీసులుగా పేరుగాంచిన సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల హవా పెరుగుతున్నది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షల్లో ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులే సింహ భాగం ఎంపికవుతున్న పరిస్థితిని తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు క్రమక్రమంగా మారుస్తున్నట్లు ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం సివిల్స్‌కు దక్షిణాది నుంచి ఎంపికయ్యే వారి శాతం పెరగడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. బుధవారం వెలువడిన సివిల్స్ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావడం మామూలు విషయం కాదు. దక్షిణాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ప్రతి ఏడాది సివిల్స్ ఛేదిస్తున్న విద్యార్థుల శాతం పెరగడం ఆశావహ పరిణామంగా చెప్పవచ్చు. తాజా సివిల్స్ విజేతల్లో వంద లోపు ర్యాంకుల్లో నలుగురు తెలుగువారు ఉండడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 60 మంది దాకా ర్యాంకులు సాధించడంతో సివిల్స్ పట్ల దక్షిణాది ప్రాంతాల మొగ్గు పెరుగుతోందని చెప్పడానికి సూచికగా భావించవచ్చు. ఇప్పటిదాకా ఉత్తరాది రాష్ట్రాలదే సివిల్స్‌లో అగ్రస్థానం. ఇప్పటికీ అగ్రస్థానమే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి, కర్నాటక నుంచి సివిల్స్ విజేతలు రోజురోజుకూ పెరగడం తల్లిదండ్రులు, విద్యార్థుల ఆలోచనల్లో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ప్రతి ఏటా యుపిఎస్‌సి ద్వారా సివిల్స్‌లో పరీక్షలు దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈ దఫా వెయ్యి దాకా ఉన్న పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షకు ఏడు లక్షల మంది వరకూ రాశారు. మూడు దశల వడపోతల ద్వారా ఈ పరీక్షను నిర్వహిస్తారు. ముందుగా ప్రిలిమ్స్ ఆ తర్వాత మెయిన్, చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి మూడింటి మెరిట్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షల్లో ఎంపికైన వారు ప్రజాసేవల రంగంలో కలెక్టర్లుగా, ఎస్‌పిలుగా, విదేశీ సేవల్లో ఉన్నతాధికారులుగా ప్రజాక్షేత్రంలో పని చేస్తారు. అయితే ఈ పరీక్షల్లో విజేతలు ఎక్కువగా ఉత్తరాది నుంచే రావడం ఆనవాయితీగా మారింది. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే భిన్న రకాల వాదనలు వినిపిస్తాయి. సివిల్స్‌లో ఎక్కువ మంది అధికారులున్న తొలి పది రాష్ట్రాల్లో ఉత్తరాది నుంచి ఎనిమిది రాష్ట్రాలు ఉంటే దక్షిణాది నుంచి కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయంటే ఇందులో సివిల్స్‌లో ఉత్తరాది పట్టు ఏమిటో చెప్పుతున్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే తొలి పది స్థానాల్లో అడుగు భాగంలో దక్షిణాది నుంచి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి అత్యధికంగా 652 మంది సివిల్స్ విజేతులు ఉండగా, ఆ తర్వాత 439తో మధ్యప్రదేశ్, 415తో మహారాష్ట్ర, 378తో పశ్చిమ బెంగాల్, 376తో తమిళనాడు, 342తో బీహార్, 313తో గుజరాత్, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరాం లాంటి కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 316 మంది ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లుగా ఎంపికై దేశవిదేశాల్లో సేవలందిస్తున్నారు. తొలి పది స్థానాల్లో ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చోటు దక్కలేదంటే ఈ పరీక్షలంటే మనకు అంతగా ఆసక్తి లేదని చెప్పుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని మాధోపట్టి అనే గ్రామం నుంచి 51 మంది ఇప్పటి దాకా సివిల్స్‌లో ఎంపిక కావడంతో ఆ గ్రామం ఐఎఎస్, ఐపిఎస్‌ల ఫ్యాక్టరీగా చెబుతున్నారు. ఉత్తరాదిలోని తొమ్మిది రాష్ట్రాలు, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలతో పోలిస్తే ఇప్పటివరకు సివిల్స్‌లో 80 శాతం మంది విజేతలు ఉత్తరాది నుంచే వస్తున్నారు. సివిల్స్‌కు ఎంపికై జీవితంలో స్థిరపడడం సుదీర్ఘ ప్రక్రియగా దక్షిణాది ప్రాంతాల వారు భావించడం మూలంగానే సివిల్స్ నుంచి ఎక్కువ మంది ఎంపిక కావడం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తరాదికంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు రంగంలో అత్యధిక వేతనాలు లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండడం కూడా సివిల్స్ పట్ల తెలుగు వారి అనాసక్తికి మరో ముఖ్యకారణంగా చెబుతున్నారు. దీనికి తోడు ఈ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే నిర్వహించడంతో జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరాది విద్యార్థులకు హిందీ భాష కూడా ఎక్కువ మంది సివిల్స్‌ను జయించడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. డిగ్రీ పూర్తి కాగానే త్వరగా ఉద్యోగం చూసుకుని, పెళ్ళి చేసుకుని తమ పిల్లలు సెటిల్ కావాలని తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అదే సివిల్స్‌లో విజేతలు కావాలంటే మూడు నుంచి నాలుగేళ్లు ఇంకా కాదంటే ఐదేళ్ళ వరకు కష్టపడితే తప్ప విజేతలు కాని పరిస్థితి ఉండడంతో దక్షిణాది వారు సివిల్స్‌లో వెనుకబడిపోతున్నారు. అయితే ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన అనిశ్చితితో ఆ ఉద్యోగాలు వదిలి సివిల్స్‌కు దృష్టి మళ్లడం మూలంగా దక్షిణాది హవా ఇప్పడే ప్రారంభమైందని చెప్పవచ్చు.

# ఆఖరి పోరాటం..ఇక మిగిలింది వారం రోజులే

- 14 పార్లమెంట్ స్థానాలపై కాంగ్రెస్ ఫోకస్
- పాలమూరు ఎంపీగా వంశీ చంద్ రెడ్డి హ్యాట్రిక్ ఖాయం అంటున్న రాజకీయ విశ్లేషకులు మేధావులు
- ఇప్పటిదాకా ఒక లెక్క..ఇకపై మరో లెక్క
- అందరినోటా కాంగ్రెస్ గెలుపు మాట
- ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలో నిమగ్నం
- ఓటర్లను పేరు పేరునా పలకరిస్తున్న నాయకులు
- ప్రచారంలో దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు
- ఓట్ల కోసం ఇంటింటికీ తిరుగుతున్న అభ్యర్థులు
- జాతీయ పార్టీల ఢిల్లీ నేతలు తెలంగాణ గల్లీలకు క్యూ
- ప్రచార సరళి డోర్ టూ డోర్ ప్రచారంపై ఆరా
- హ్యాట్రిక్ సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ ధీమాగా
- 400 సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్






దేవరకద్ర ప్రతినిధి, మే 06(తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల ప్రచారం హెూరెత్తుతోంది. నేతలంతా పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంకా ప్రచారానికి సరిగ్గా వారం రోజులే గడువు ఉండటంతో అగ్రనేతలంతా కథనరంగంలోకి దిగిపోతున్నారు. గెలుపు కోసం ఎవరికి వారే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. విమర్శలు, విమర్శలతో రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. అన్ని పార్టీల్లోనూ అభ్యర్థులు క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. గెలుపు కోసం తాపత్రయంపడుతున్నారు. రాజకీయం క్రమంగా వేడెక్కుతోంది. ఓటర్ల దృష్టిని ఆకర్శించేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ? ఎత్తుకు పై ఎత్తులు వేస్తుండటంతో ఎన్నికలు కీలకంగా మారుతున్నాయి. ప్రచారానికి అగ్రనేతలు రాహుల్ గాంధీ రానుండటంతో రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రమంతా పర్యటిస్తూ, ఎన్నికల ప్రచార సభలను, కార్నర్ మీటింగ్లతో దూసుకుపోతున్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ దూకుడు పెంచింది. లోక్ సభ ఎన్నికల్లో 17 సీట్లు టార్గెట్‌గా పెట్టుకున్న అధికారపార్టీ కనీసం 14 సీట్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వ్యూహాలు రచిస్తోంది. తమదైన అస్త్రాలతో ఓట్ల వేట కొనసాగిస్తున్నారు. ప్రచార రథాలతో ఊరూరా తిరుగుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జాతీయ పార్టీల ఢిల్లీ నేతలు తెలంగాణ గల్లీలకు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ప్రచారం చేస్తున్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో 400 సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అందుకు తగినట్టుగా తెలంగాణలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని భావిస్తోంది. బిజెపి తరపున ఆ పార్టీ జాతీయ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ,కేంద్ర మంత్రులు, ఇతర అగ్రనేతలు పలుమార్లు రాష్ట్రానికి వచ్చారు. గత వారం రోజుల నుంచి మాటల్లో పదును పెంచిన సీఎం రేవంత్ రాజకీయ తూటాలు భారీగా పేల్చుతున్నారు. ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఇక ప్రచార సరళి, డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌పై కూడా ఆరా తీస్తున్నారట. అన్ని జిల్లాల నుంచి ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ తీసుకున్నారనీ సమాచారం.



# కాల యముడే ప్రదక్షిణలు చేసిన శ్రీ లక్ష్మీనృసింహాలయం

- అన్నదానాలకు పేరు గాంచిన అన్నాలయం
- భక్తితో దానమిచ్చిన గింజలకు బంగారు పంటనిచ్చిన దేవదేవుడు

నల్లగొండ జిల్లా బ్యూరో, మే 06(తీన్మార్ న్యూస్): లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా వెలిసిన క్షేత్రాలు తెలంగాణలో కోకొల్లలు. ఆయన కొలువై ఉన్న ఆలయాలల్లో దేని ప్రాశస్త్యం దానిదే. ప్రతిదీ ప్రత్యేకమైనదే. వాటిలో ప్రముఖ క్షేత్రం కృష్ణా నది ఒడ్డున కొలువుదీరిన మట్టపల్లి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి స్వామి ఆలయం కృష్ణా నదీ తీరాన కొలువై ఉన్న నరసింహ క్షేత్రాలలో తెలంగాణా రాష్ట్రంలోని మట్టపల్లి కూడా ఒకటి. నల్గొండ జిల్లా హుజూర్ నగర్ తాలుకాలో విలసిల్లిన ఈ క్షేత్రంలో నృసింహస్వామి స్వయంభువుడు. కృష్ణా నది ఒడ్డున రాజ్య లక్ష్మి సమేతుడై కొలువుదీరిన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి ఆలయానికి పెద్ద చరిత్రే ఉంది. సప్త ఋషులలో ఒకరైన భరద్వాజ మహర్షి ఇక్కడ గుహలో ఉన్న ఈ స్వామిని చాలా కాలం పూజించారు. ఆయనే కాదు ఇంకా ఎందరో మునీంద్రులు ఈ స్వామిని సేవించారు. మరి గుహలో ఋషీశ్వరులచేత సేవించబడే ఈ నారసింహుడు నరులకు దర్శనమివ్వడం వెనక ఒక కథనం ఉంది.

### స్థల పురాణం

పదకొండు వందల సంవత్సరాల క్రితం మట్టపల్లికి ఎదురుగా కృష్ణానదికి అవతల ఒడ్డున ఓ ఊరిలో మాచిరెడ్డి అనే మోతుబరి రైతు ఆయన కుటుంబీకులందరూ చాలా ఉదార స్వభావం కలవారు. ఒకరోజు మాచిరెడ్డి తమ పంట భూమిలో అనుములు విత్తటానికి కొడుకులు పనివారితో కలసి అరకలు కట్టుకొని వెళ్తూ పెద్ద కోడలు భవనాశనీదేవిని త్వరగా పని ముగించుకుని విత్తనాలు తీసుకుని పొలానికి రమ్మని చెప్పి వెళ్ళారు. ఆమెకూడా మామగారు చెప్పినట్లు విత్తనాలు తీసుకుని పొలానికి బయల్దేరింది. దారిలో శివనామ స్మరణ చేస్తూ వెళ్తున్న జంగమదేవరలు ఈవిడని చూసి భిక్ష అడిగారు. ఆవిడ భక్తి పారవశ్యంలో విత్తనాలకై తీసుకెళ్తున్న అనుములనన్నింటినీ వారికి ఇచ్చేసింది. వారు ఈవిడని దీవించి వెళ్ళిన కొంతసేపటికి విషయం గ్రహించి విత్తనాలు తీసుకు వెళ్ళకపోతే మామగారు ఆగ్రహిస్తారని, భగవంతుడిపై భారం వేసి ఒడిలో అక్కడి ఇసుక పోసుకుని శివనామ స్మరణ చేస్తూ పొలంలో విత్తనాలులాగా దానినే జల్లింది. పంట చక్కగా పెరిగి కోతకు వచ్చినప్పుడు కోస్తుండగా ప్రతి అనుముకాయలోనూ బంగారు అనుము గింజలు చూసి అందరూ ఆశ్చర్యపోయారు. కోడలిని వివరం అడుగగా ఆమె జరిగిన విషయం చెప్పింది. మాచిరెడ్డి ఆ బంగారు అనుములులో సగం దానం చేసి మిగిలినదానితో కృష్ణానదికి కొంచెం దూరంలో తంగెడ అనే ఊరు






నిర్మించి దాని చుట్టూ మహా దుర్గము 101 దేవాలయాలు నిర్మించి తాను ప్రభువుగా పాలించాడు. తంగెడు గ్రామాన్నీ చుట్టూ ప్రాకారాన్ని భవనాశమ్మ బావినీ బంగారు అనుములనూ ఇప్పటికీ దర్శించవచ్చంటారు. మహా ఋషుల సంకల్పంతో మానవులకు దర్శనిమిచ్చిని స్వామి మాచిరెడ్డికి ఒకరోజు స్వప్నంలో ప్రసన్న వదనుడైన శ్రీ నరసింహస్వామి దర్శనమిచ్చి స్వయంభువు అయి తన మూర్తివిగ్రహం కృష్ణానదికి అవతల ఒడ్డున ఉన్న అరణ్యంలో ఒక గుహలో ఉన్నదని ఆ మూర్తిని ఇప్పటిదాకా భరద్వాజుడు మొదలగు మహర్షులు మాత్రమే సేవిస్తున్నారనీ ఆ ఋషుల సంకల్పానుసారం ఇంక ముందు మనుషులకు కూడా దర్శనం ఇవ్వాలనుకున్నానని ఈ విషయాన్ని లోకానికి తెలియపరచమని



ఆదేశించాడు. మరునాడు మాచిరెడ్డి ఇతర పెద్దలతో కలిసి అరణ్యంలో వెతకగా స్వామివారి విగ్రహం కనిపించింది. వీరు దర్శించే సమయంలో స్వామి శంఖ చక్రములు గద అభయముద్రలతో చతుర్భుజుడై శేషుడు గొడుగు పట్టగా మహర్షులు అభిషేకించే దక్షిణావర్త శంఖముతో తులసీదళమాలతో భక్త ప్రహ్లాదునితో దివ్య దర్శనమిచ్చాడు. స్వామివారిని సకల జనులు సేవించుటకు వీలుగా విగ్రహ ప్రతిష్ట చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం అన్నాలయంగా పేరుగాంచింది. ఇక్కడ నిత్య అన్నదానం చేస్తారు. సుమారు 11 వ శతాబ్దం నుంచి ఈ అనవాయితీ కొనసాగుతోంది. వివిధ సామాజిక వర్గాల కోసం 19 అన్నదాన సత్రాలు ఏర్పాటు చేశారు. తద్వారా ఇక్కడి స్వామి వారిని అన్నాలయ్యగా పిలవడం జరుగుతోంది.

### కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం

గర్భ గుడిలో స్వామికి ఎడమ ప్రక్కన ఒక గుహ ద్వారం ఉంది. అక్కడనుండి సప్త ఋషులు, ఇతర మునులూ కృష్ణలో స్నానంచేసి స్వామి దర్శనానికి వస్తారట. వాళ్ళు ఇప్పటికీ రోజూ వస్తారని ఇక్కడి వాళ్ళ నమ్మకం. స్వామికి కుడివైపు ద్వారం భక్తుల సౌకర్యార్థం తర్వాత కట్టింది. ఈ క్షేత్రంలో స్వామివారికి ఎదురుగా ప్రసన్నాంజనేయ స్వామి



విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. ఈ క్షేత్రమునకు వచ్చిన భక్తులు కృష్ణలో స్నానంచేసి స్వామి గర్భాలయానికి ఎదురుగా ఉన్న ఆరె చెట్టు ధ్వజ స్తంభం ఆంజనేయస్వామి చుట్టూ 32 ప్రదక్షిణలు చేస్తారు. ఇది ఈ క్షేత్రం యొక్క ప్రాముఖ్యత. ఎందుకంటే ఈ విషయాన్ని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి స్వయంగా చెప్పారని ప్రతీతి. విశ్వాసం మరియు భక్తితో ఏదైనా కోరిక కోరుకుని 32 ప్రదక్షిణలు చేసి కోరిన కోర్కె తీరిన తర్వాత మరలా ఈ క్షేత్రమునకు వచ్చి 32 ప్రదక్షిణలు చేయడం ఇక్కడ అనవాయితీ. ఇంకా అనారోగ్య బాధలు దుష్ట గ్రహ బాధలు ఋణబాధలు ఉన్నవారు సంతానము లేనివారు. ఈ క్షేత్రమునకు వచ్చి 11 రోజులు మూడు పూటలు కృష్ణలో స్నానం చేసి తడి బట్టలతో 32 ప్రదక్షిణలు చేస్తే వారి కోర్కెలు తప్పకుండా తీరుతాయని నమ్ముతారు.

### యమధర్మరాజు ప్రదక్షిణలు చేసిన క్షేత్రం

ఈ క్షేత్రంలో యమధర్మరాజు స్వయంగా వచ్చి ప్రదక్షిణలు చేశారని స్థల పురాణం. అందుకే ఈ క్షేత్రానికి యమ మోహిత క్షేత్రమనే పేరు కూడా ఉంది. సాధారణంగా విష్ణుమూర్తికి తులసీ దళములు ప్రీతికరమైనా ఇక్కడ స్వామి పూజకి ఈ ఆరె పత్రినే ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎందుకంటే ఆ చెట్టు వల్లనేకదా స్వామి ఉనికి తెలిసింది. స్వామిని శాంతింప చేయటానికి ఇక్కడ రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను తర్వాత ప్రతిష్టించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి మెట్ల ద్వార వెళ్ళే భక్తులు ముందుగా మెట్ల పూజ చేస్తారు. పసుపు కుంకుమలు అద్దుతూ అధిరోహణ చేస్తారు. ఇక్కడి స్నాన ఘట్టాలను ప్రహ్లాద స్నాన ఘట్టం మార్కండేయ స్నాన ఘట్టం బాలాజీ స్నాన ఘట్టం అనే పేర్లతో పిలుస్తారు.

### ఈ ఆలయానికి ఎలా చేరుకోవాలి?

ఇన్ని మహిమలున్న మట్టపల్లి క్షేత్రాన్ని దర్శించాలంటే మట్టపల్లి క్షేత్రం నల్గొండ జిల్లా, హుజూర్ నగర్ నుండి 25 కి.మి దూరం వెళ్ళాల్సి ఉంటుంది. హుజూర్‌నగర్ నుంచి ఈ ఆలయానికి వెళ్లేందుకు ఆటోలోతో పాటు బస్సు సౌకర్యం ఉంది. వీలైనవారు తప్పకుండా దర్శించుకొని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులవుతారని అభిలషిస్తూ...



పోతుగంటి సంపత్ కుమార్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
యాదాద్రి భువనగిరి జిల్లా

# గెలుపే లక్ష్యంగా జోరుగా ఇంటింటి ప్రచారం





ఆత్మకూర్, మే 06(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మూలమల్ల, పిన్నంచర్ల, ఆరేపల్లి, కత్తేపల్లి, వెూట్లంపల్లి గ్రామాలలో మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బ్యాలెట్ నమూనాలో హస్తం గుర్తుకు ఓటు వేసి చల్లా వంశీ చందర్ రెడ్డిని గెలిపించాలని జోరుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ నాయకులు నల్గొండ శ్రీనివాసులు, పరమేష్, రహమతుల్లా, గాలి పంపు శ్రీనివాసులు, మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ సుధాకర్, ఆయా గ్రామాల యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



తుర్కపల్లి, మే 06(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోనీ పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్ లో 2002-03 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని వాసాలమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని పలుగుల మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఏ ఏ రంగాల్లో స్థిరపడ్డారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు పలుగుల శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, బబ్బురి రజినీకాంత్, శ్రీనివాస్, విద్యార్థులు ఇమ్మడి సంతోష్ కుమార్, అంబటి పృథ్వీరాజ్, కర్నె భాస్కర్, అన్నోజు భీష్మచారి, మేకల బాలకృష్ణ, ఆనంద్ చారి, భూక్యా శ్రీనివాస్, బున్నారి భాస్కర్, తాటికొండ బాలరాజు, రాజు, ఎల్లేష్, బోరెడ్డీ మనోహర, మాధవి, స్వప్న, పర్వీన్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు మళ్ళీ రాజు గా నిలవాలంటే కేసీఆర్ మళ్ళీ రావాలి

**- మాలపల్లి వెంకట్ రెడ్డి**

**- కేసీఆర్ పాలనలోనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారు**

**- కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి వేం మోసపోయాం ఉపాధి హామీ ప్రజలు**



వనపర్తి ప్రతినిధి, మే 06(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల్ గ్రామంలో మాలపల్లి వెంకట్ రెడ్డి, యం. రాజా బాబు, జగన్ మోహన్ రెడ్డి. ఆద్వర్యంలో సోమవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించిరు. ఈ క్రమంలో ఉపాధి హామీ కూలీలను, ప్రజలను కలిసి మాలపల్లి వెంకట్ రెడ్డి కెసిఆర్ మరియు నిరంజన్ రెడ్డి 10 ఏండ్ల హయాములో ప్రజల వలసలు ఆగిపోయి, పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ అయిదు నెలల పాలనలో పంటలు ఎండిపోతున్నాయని నీళ్ళు లేక ఎండిన పంటలు పశువులకు మేతగా వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లోకి ప్రచారాలకు వచ్చి మాయమాటలు చెప్పి ఓటు అడగడానికి వచ్చినప్పుడు.ఇచ్చిన హామీలు రైతు భీమా, రైతు బంధు, రైతు ఋణ మాఫీ, మహిళకు 2500రూపాయలు, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు,యువతకు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించాలని, యువత వారిని నిలదీయాలని అన్నారు. ప్రజలు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని మళ్ళీ కెసిఆర్ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ సువర్ణ జగన్ మోహన్ రెడ్డి, మలేపల్లి వెంకట్ రెడ్డి, యం.రాజా బాబు, తిమ్మరెడ్డి, ఎర్ర మన్నేప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నుంచి సిపిఐ లో చేరిక





ఆత్మకూర్, మే 06(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు పట్టణంలో సిపిఎం కు చెందిన ముఖ్యులు సిపిఐ లో చేరారు. సోమవారం ఆత్మకూర్ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటాలు చేస్తోందన్నారు. ఆ స్ఫూర్తితో పార్టీలో చేరిన వారు కూడా పని చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సహాయ కార్యదర్శి శ్రీహరి, తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు రాబర్ట్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ.రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహయ్య శెట్టి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ సాక్షాత్తు శ్రీ రాముడి బంటు

**- అల్వాల్ గ్రామ ముఖ్య బిజెపి కార్యదర్శి భూత్ అధ్యక్షుడు రాములు విరాట్ యాదవ్**

**- నరేంద్ర మోడీని గెలిపిస్తే శ్రీరాముడిని గెలిపించినట్టే: రాజశేఖర్ రెడ్డి**





వనపర్తి ప్రతినిధి, మే 06(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో సోమవారం ఉదయం బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్, ఎన్నికల్లో భాగంగా అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా గ్రామ బిజెపి నాయకులు, రాములు విరాట్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమం లో రాములు విరాట్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ మన దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మోదీ సాక్షాత్తు శ్రీ రామల వారి బంటు కాబట్టి ఎన్నో ఏండ్ల నుండి కట్టలేని అయోధ్య రామ మందిరాన్ని మోదీ పరిపాలనలో జరిగింది అని, పోస్టల్ బ్యాలెట్ లో మూడవ నంబర్ పై ఉన్న కమలం గుర్తు పై ఓటు వేసి మూడవసారి ప్రధానమంత్రిగా గెలిపించుకుందమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు కమలం గుర్తుకు ఓటు వేసి మన భవిష్యత్తు కొరకు భారీగా పునాది నిర్మించుకోవటానికి బీజేపీ నీ బారి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షుడు రాములు విరాట్ యాదవ్, ఉపాధ్యక్షులు రాజవర్దన రెడ్డి, రాజశేఖరరెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నక్క ఉదయ్ యాదవ్, పురుషోత్తం, టంకరి రాజు యాదవ్, వంశి యాదవ్, నక్క సతీష్ యాదవ్, తిరుపతి యాదవ్, కృష్ణ, ఏర్పుల ఉదయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు మైలు రాయిని దాటిన మల్లు రవి....



**- నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో మల్లు గెలుపు గాలి..**

**- గ్రామ స్థాయిలో గడప గడపకు కాంగ్రెస్**

**- అందరి వాడు మల్లు అంటున్న ప్రజలు**

**- మల్లు గెలుపులో కార్మికుల పాత్ర కీలకం కాబోతుంది..**

**- కర్శకులు సైతం కాంగ్రెస్ కే జై అంటున్న పరిస్థితి**

**- ఏడు నియోజక వర్గాల్లో ఎగరనున్న కాంగ్రెస్ జెండా**

**- నాజా జాతీయ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ మురహరి**

పెబ్బేరు, మే 06(తీన్మార్ న్యూస్): మల్లు రవి ఈ పేరు తెలియని వ్యక్తి లేదు ఇటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రములో అదేవిధంగా జాతీయ స్థాయిలో అత్యంత గుర్తింపు ఉన్న వ్యక్తిగా మల్లు పాగ వేయగలిగే విధంగా తన అనుచరగనంతోపాటు పార్టీ బలమైన వ్యవహారాలతో అడుగడుగునా ఏడు నియోజకవర్గాల్లో తనదైన రీతిలో ఇటు ప్రచారంలో అటు ప్రజలతో మమేకం అవ్వటంలో తనవంతు కృషి చేస్తున్నారు. ఇదిలా ఉంటే అచ్చంపేట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న చిక్కుడు వంశీ కృష్ణ నియోజకవర్గం మొత్తంలో తాను ప్రతినిధ్యం వహిస్తున్న ప్రాంతంనుండి మెజారిటీ ఇవ్వాలని చూస్తున్నారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం తనదైన రీతిలో ప్రజలతో మమేకం అవుతూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. నాగర్ కర్నూల్ లో కూచుకుల్ల తండ్రి తనయులు సైతం ఎవరి ప్రయత్నం వారు చేస్తూ మల్లు గెలుపు వారి స్వంత ఎన్నికగా భావించి ఈ గెలుపు వారి స్వంత గెలుపుగా పావులు కదుపుతూ నియోజకవర్గాలలో ప్రజల చెంతకు చేయి గుర్తును చేరుస్తున్న పరిస్థితి ఒకరిని మించి మరొకరిదిగా ఉంది అనవచ్చు. కల్వకుర్తి నియోజకవర్గం బీజేపీ ప్రభావం కొంత ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన కసిరెడ్డి నారాయణ రెడ్డి తనశక్తిని కాంగ్రెస్ కు చూపించుకునే అవకాశం సైతం మరోసారి రావటంతో ఈ గెలుపు గీటురాయిగా మారనుండటంతో ఎక్కడ తగ్గకుండా బూతుస్థాయి కార్యకర్తల దగ్గరనుండి అందరినీ మమేకం చేసుకోవటంలో తన ప్రత్యేకతను పోషించటంతో మల్లు రవికి గెలుపు మైలు రాయి దాదాపుగా దాటిపోయింది. ఇక గద్వాల నియోజకవర్గం లో జడ్పీ చైర్మన్ గా ఉండి ఎమ్మెల్యే అవకాశం చెజార్చుకున్న సరిత తన కులం మదాసి కురువల ప్రభావం ఎక్కువగా ఉంది కావున ఇటు గద్వాల అటు అల్లంపూర్ లలో ప్రభావం చూపే అవకాశం మెండుగా ఉంది ఇక సంపత్ కుమార్ కు సైతం ఇది విషమ పరీక్షే కాబట్టి మల్లు రవి కోసం ఏడు నియోజకవర్గాల్లో అంచనాలకు మించి మెజారిటీ ఓట్లు మల్లు రవికి వచ్చే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్న నిజం. ఈ ప్రయత్నాన్ని మల్లు టీం ఇలాగే కొనసాగిస్తే 100శాతం గెలుపు తోకూడిన మెజారిటీ రావటం ఖాయం. ఇక శ్రమిక న్యాయం, మహిళా న్యాయం, కర్షక న్యాయం, యువ న్యాయం వంటి పంచ న్యాయాలతో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేరువ కానుంది కావున గెలుపు మైలు రాయి దాటి మెజారిటీ వైపు దూసుకెలుతున్న పరిస్థితి సైతం ఉన్నట్టు నియోజకవర్గం ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు.

# బీఆర్ఎస్ కు ప్రచార కష్టాలు! లోకల్ కేడర్ నుంచి స్పందన కరువు

**- పార్టీకి దూరమవుతున్న మాజీ సర్పంచులు, ఎంపీపీలు ఎంపీటీసీలు**




పెబ్బేరు, మే 06(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రచార కష్టాలు తప్పేలా లేవు. ఓపక్క మాజీ సర్పంచులు ప్రస్తుత ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్లు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో చేరుతున్నారు. ఇంకోపక్క మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఒక్కొక్కటిగా చేజారిపోతున్నాయి. ఇప్పటికే సర్పంచులూ దూరమయ్యారు. ఇవన్నీ కలిపి క్షేత్రస్థాయిలో ప్రచారంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. కేసీఆర్ జిల్లాల పర్యటనలో భాగంగా ప్రజలు వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయి కేడర్ నుంచి సరైన స్పందన లేదన్న వాదన వినిపిస్తున్నది.

**బీఆర్ఎస్ ప్రచారంలో కనిపించని కార్యకర్తలు**

కొందరు కార్యకర్తలూ బీఆర్ఎస్ ప్రచారానికి ముందుకు రావడం లేదన్న చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తున్నది. దాంతో పాటు సర్పంచులూ బీఆర్ఎస్ కు దూరమయ్యారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం, ఏకగ్రీవమైన పంచాయతీలకూ ఇస్తామన్న నిధులు ఇవ్వకపోవడంతో చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ నిధులను దారి మళ్లించి వాడుకోవడంతో సర్పంచులు ఆ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీకే చెందిన కొందరు సర్పంచులు ఆ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

**వాళ్ల సహకారం లేకుంటే కష్టమే...**

ఇన్నాళ్లూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నేతలు.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారిపోతున్నారన్న ఆవేదన బీఆర్ఎస్ కేడర్లో కనిపిస్తున్నది. గ్రామ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో ప్రజలకు చేరువ కావాలంటే సర్పంచులు, కౌన్సిలర్లు, చైర్పర్సన్ల పాత్ర కీలకమన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. వాళ్లు పార్టీకి అనుకూలంగా ఉండి ప్రచారానికి వస్తేనే గ్రామ, బూత్ స్థాయిలో పార్టీకి అనుకూలంగా ఉంటుందని కొందరు పార్టీ నేతలు చెప్తున్నారు. వాళ్లందరూ వెళ్లిపోతుండడంతో వారి అనుచరులూ, బీఆర్ఎస్ కు సపోర్ట్ చేసే పరిస్థితి లేదన్న వాదన వినిపిస్తున్నది. కింది స్థాయి కార్యకర్తలతోనే జనాలకు మంచి సంబంధాలు ఉంటాయని, వారు కూడా పార్టీకి దూరమవుతుండడంతో ప్రజల్లోకి ఎలా వెళ్లాలన్న దానిపై తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఒకరు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన 'ఘనకార్యాలతో' ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తామంటూ లోకల్ కేడర్ అసహనంతో ఉన్నారని, రాష్ట్రంలో భవిష్యత్ లేని పార్టీకి ప్రచారం చేసినా ఉపయోగం ఉండదన్న భావనలో కేడర్ ఉన్నారని అంటున్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**- మల్లు రవికి మద్దతుగా ఇంటింటికీ నేతలు**

**- ప్రజలతో మమేకమైన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



పెబ్బేరు. మే 06(తీన్మార్ న్యూస్): ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతోంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో ఊరూరా క్యాంపెయిన్ జోరుగా సాగుతోంది. ఇప్పటికే వనపర్తి నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం వనపర్తి నియోజకవర్గంలో ప్రతి మండలంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి గుడ్ మార్నింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. అట్టి కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన రాగా శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఈ క్రమంలో వనపర్తి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులంతా రెట్టింపు ఉత్సాహంతో క్షేత్రస్థాయికి వెళ్లి జనంతో మమేకం అవుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడుగుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరుతున్నారు. గతంలో రాష్ట్రంలో అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో పదేళ్లున్నా పేదల కోసం ఏమీ చేయలేదని ప్రజలనుకుంటున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి షాక్

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన కాల్వపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రఘు**



రాజాపేట, మే 06(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, కాల్వపల్లి గ్రామం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల రఘు బిఆర్ఎస్ గ్రామ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నెమిలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడీగే పెంటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్, కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు, కళ్లెం పాండు గౌడ్, ఇంజ శ్రీ రాములు, ఇంజ బాబు, చేర్యాల నాగయ్య, కళ్లెం గణేష్, కళ్ళేం వెంకటేష్, కాకల్ల సుధాకర్, కాకల్ల లింగం, కళ్లెం బంటి, మరీయు మండల నాయకులు కాల్వపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పదవులు అధికారం అనేవి శాశ్వతం కావు

**- ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందడమే నిజమైన పదవి**

**- పి.భరత్ ప్రసాద్ ఎంపి అభ్యర్థి నాగర్ కర్నూల్**






వనపర్తి ప్రతినిధి, మే 06(తీన్మార్ న్యూస్): ఎన్నికల వరకే పార్టీలు పరిమితం కావాలని, ఎన్నికల అనంతరం అభివృద్దే ద్యేయంగా ప్రజలందరూ కలిసి రావాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. సోమవారం వెలటూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం లో పాలుగోన్నా పి.భరత్ ప్రసాద్ మాట్లాడుతూ, నిత్యం ప్రజలు, మరియు, దేశం కోసం ఆలోచించే బీజేపీ పార్టీ అని, మోదీ పాలనలో దేశం సుబిక్షంగాఉంటుంది అని అన్నారు. ప్రజా క్షేత్రం లో గెలుపు, ఓటమిలు సహజమ తీర్పును దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, రేపు అనగా 13 న, ఎన్నికలకు ఒక్క వారం మాత్రమే టైం ఉంది కనుక, తప్పక్క బీజేపీ గుర్తు పై మీ యొక్క అమూల్యమైనా ఓటు వేసి, వేయించగలర ని బీజేపీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్దమందడి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కె.తిరుపతయ్య (గున్న)మాట్లాడుతూ, పదవులు అధికారం శాశ్వతం కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వారి మనసులో చోటు సంపాదించడం అదే పెద్ద పదవి అని కె.తిరుపతయ్య అన్నారు. పోతగంటి భరత్ ప్రసాద్ యువకుడు, విద్యమంతుడు, రాజకీయ అనుభవం ఉన్నవారు, ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన పి.భరత్ ప్రసాద్ ను బిజెపి హై కమాండ్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించడం వల్ల, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి బిజెపి గుర్తుపై ఓటు వేసి, వేయించగలరని పేరుపేరునా విన్నవించారు. పి భరత్ ప్రసాద్ మాట ఇస్తే తప్పే మనిషి కాదని, తాను అనుకున్నది సాధించడానికి ఎవరినైనా ప్రశ్నించే తత్వం ఆయనకు ఉన్నా మొదటి లక్షనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి గ్రామనా, ప్రతి మండలంలో, బీజేపీ పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను లక్ష మెజార్టీతో గెలిపించి ప్రధాని మోదీకి బహుమానంగా ఇవ్వాలని పెద్దమందడి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కె.తిరుపతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో, వనపర్తి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు డి.నారాయణ, బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షుడు కె.తిరుపతయ్య, ఉప అధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అసెంబ్లీ కన్వీనర్ రామన్ గౌడ్, మీడియా కన్వీనర్ పెద్దిరాజు, భాజపా సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపిద్దాం





ఆత్మకూర్, మే 06(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు లక్ష్యంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గడ్డం భీమన్న, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ పాషా,యూత్ ప్రెసిడెంట్ ఎండి షరీఫ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బిపిఎల్ రాజు, బీసీ సెల్ ప్రెసిడెంట్ కుమ్మరి ఎల్లప్ప, మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి మాసన్న ఏసు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, ఏసన్న, ఆరేపల్లి రాయలు, మిట్లమల కిష్టన్న, గాంధార్వా ఏసన్న, జీవన, టి విజయ్ కుమార్, కుమ్మరి శేఖర్, వెంకటన్న, డి.రాజు, కే ప్రదీప్ కుమార్, కావలి ఏసు, యాంకి వెంకటన్న, యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కిజ్‌గూడ గ్రామం లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



యాచారం, మే 06(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గము, యాచారం మండలములోని మల్కీజ్ గూడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సోమవారం రోజు ఉదయము భువన గిరి అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని గడప గడప కు తిరిగి ప్రచారం చేయడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలల్లో మన ప్రియతమ నాయకులు పేదల పెన్నిధి మల్రెడ్డి రంగారెడ్డి ని ఏ విధంగా అయితే భారీ మెజారిటీతో



అందరము కష్టపడి గెలిపించుకున్నామో అదేవిధంగా మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని కూడా భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా గ్రామ నాయకులతో కలసి ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొని గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేసి భువనగిరి ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా రాష్ట్రము లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టినటువంటి 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను అనగా మహిళకు ఉచిత ఆ ర్టీసీ బస్ ప్రయాణం, 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు పేదప్రజలకు ఉచిత కరెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ధ్వారా 10 లక్షల ఉచిత కార్పొరేట్ ఉచిత వైద్యము,నిరుదోగులు కు 30 వేల పారదర్శకమైన ఉదోగాల భర్తీ లు, రైతు బంధు, వచ్చే 15 ఆగష్టు లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తారని ప్రజలకు చెబుతూ వాటివలన ప్రజలకు చేకూరే లబ్ధిని కూడా వివరించారు. అదేవిధంగా ఇదే తరహాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ యువన్యాయం, నారి న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, సామజిక న్యాయం పేరుతో పాంచ్ న్యాయ్ పేరుతో అందరికి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే ఎన్నికల హామీలను కూడా ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యపడుతున్నది మేలు జరుగుతున్నదనీ తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సారధ్యం లో ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జంగారెడ్డి, మాజీ సర్పంచ్ తనయుడు చీర శేఖర్, నాయకులూ వరికుప్పల యాదయ్య, ఎల్లయ్య, కొండల్, రమేష్, బోడ రవి, కావలి రఘు తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార పెయిడ్ ఆర్టికల్ ప్రకటనలపై నిఘా...

**- ప్రకటనలను నిశితంగా పరిశీలించాలి**

**- మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సూచన**

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**





భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 06(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజకీయ ప్రకటనలు, (పెయిడ్ ఆర్టికల్) చెల్లింపు వార్తల పట్ల నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే. జండగే మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన సభ్యులతో సమావేశమైనారు. ఎన్నికల ప్రవర్తనా నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను పరిశీలించాలని, ఓటరుపై ప్రభావితం చేసే వార్తల పట్ల అప్రమతంగా ఉండాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్, లోకల్ కేబుల్ ఛానల్స్, సోషల్ మీడియా, వాట్సప్, ఈ పేపర్లలో రాజకీయ ప్రకటనలు మానిటరింగ్ చేయాలని, అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే రిటర్నింగ్ అధికారికి తెలిపి నోటీస్ జారీ చేయాలని అన్నారు. ప్రచారం కొరకు అవసరమయ్యే అనుమతులను పరిశీలించి జారీ చేయాలని, వివిధ వార్తాపత్రికలు, టెలివిజన్, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లయితే వాటికి అయ్యే ఖర్చులు ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ కు పంపాలని, సంబంధిత నివేదికలను ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో మెంబర్ సెక్రెటరీ, జిల్లా సంబంధాల అధికారి పి. వెంకటేశ్వర రావు, సోషల్ మీడియా నోడల్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, కమిటీ సభ్యులు జి.దయాకర్, కె.శ్రీనివాస్, ఎ.శ్రవణ్, పాల్గొన్నారు.



# పల్లెల్లో పట్టు కోల్పోతున్న బీఆర్ఎస్ పార్టీ

**- 100 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిన కంచిరావుపల్లి సర్పంచ్, జనుంపల్లి ఎంపీటీసీ**

**- ప్రతిరోజు వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**



పెబ్బేరు, మే 06(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి గ్రామ సర్పంచ్ సుజాత తేజ వర్ధన్, ఉపసర్పంచ్ భాస్కర్, లతోపాటు జనుంపల్లి ఎంపీటీసీ రాధాకృష్ణ సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు వార్డ్ మెంబర్ రాము లతో పాటు రెండు గ్రామాలకు చెందిన 100 మంది పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ప్రజాప్రతినిధులుగా కొనసాగామె తప్ప అడుగడుగున ఆత్మా గౌరవాన్ని చంపుకుని బతకాల్సి వచ్చిందని వారు వాపోయారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, బూరమోని రాములు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభకు తరలిన రాజపేట బిజెపి నాయకులు



రాజాపేట, మే 06(తీన్మార్ న్యూస్): చౌటుప్పల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు సోమవారం రాజాపేట మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి రాజపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జనరల్ సెక్రెటరీ గాండ్ల నర్సింగ్ రావు, గుజ్జ రామచంద్రం, కిసాన్ మోర్చ మండలం అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, రేణి కుంట మాజీ ఉపసర్పంచ్ భూర్గు శేఖర్ రెడ్డి, జెల్ల పరమేష్ గౌడ్, పబ్బోజు శ్రీధర్, రంగా కర్ణాకర్, కొల శీను, రంగ వెంకట్, బూర్గు మధు, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ గెలుపు ఖాయం

**- ఇంటింట ప్రచారం చేపట్టిన అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి**





రాజాపేట, మే 06(తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు ఖాయమని మండలంలో బిఆర్ఎస్ ఓట్లు మెజారిటీగా రానున్నాయని మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రాజపేట మండల కేంద్రంలో ఇతర గ్రామాల్లో నాయకులతో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అధికార కాంగ్రెస్ నాలుగు నెలల్లో విఫలమైందని ప్రజలు రైతులు మహిళలు మోసపోయినట్లు చెబుతున్నట్లు రామ్ రెడ్డి తెలిపారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. దేశంలో హంగ్ ప్రభుత్వం ఏర్పడనిందని భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎర్రకోకుల జస్వంత్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, తదితరులు పాల్గొన్నారు. రాజపేట పట్టణంలో పట్టణ శాఖ అధ్యక్షులు బెడిధ వీరేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల నుంచి మంచి స్పందన లభించిందని గొల్లపల్లి రామ్ రెడ్డి చెప్పారు.

# అమరచింతలో జోరుగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





అమారచింత, మే 06(తీన్మార్ న్యూస్): అమరచింత పట్టణ కేంద్రంలో ఆరవ ఏడవ వార్డులో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రోజు ముమ్మరంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నిక ప్రచార కొనసాగిస్తున్నారు మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రాజేందర్ సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, బిఅర్ ఎస్.నాయకులు జింక రవి, శంషీర్, రవి సోషల్ మీడియా ఇన్చార్జ్ శివ, అమరచింత మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రేగు ఫౌండేషన్ సాయం



రాజాపేట, మే 06(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో ఇటీవల కాలంలో జంగాల కాలనీకి చెందిన చింతల పులేందర్ మరణించారు. ఆ కుటుంబానికి రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం సోమవారం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల బాలలక్ష్మి, కాకల ఉపేందర్, ఎర్ర గోకుల జశ్వంత్, సిరిపంగ మహేష్, చింతల సత్తయ్య, రాజు, కనకయ్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



## - హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ

ఆత్మకూర్, మే 06(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని సన్నహి హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్యాస్ గోదాం నందు పచ్చని చెట్లు ప్రగతి మెట్లు అనే నినాదంతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్.పీ గ్యాస్ మేనేజర్ పి.ఆనంద్ కుమార్, హర్షద్, వారి బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో బిఆర్ఎస్ కు బిగ్ షాక్



## - కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవరి మల్లప్ప

ఆత్మకూర్, మే 06(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజు తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవర మల్లప్ప మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బద్మిని శివకుమార్, కట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, రవికుమార్, చిన్నయ్య సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం పూర్తయ్యే వరకు నీటి పంపిణీ చేస్తా



## - ఉపాధి హామీ కూలీలకు డొంకెన రాజు గౌడ్ హామీ

తుర్కపల్లి, మే 06(తీన్మార్ న్యూస్): కేంద్రప్రభుత్వం బీజేపీ చేపట్టిన మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం (100రోజుల పని) వేసవికాలంలో తీవ్రమైన ఎండల ప్రభావంతో కూలీల ఆరోగ్య దృష్ట్యా డొంకెన రాజు గౌడ్ వారికి సోమవారం నుండి వేసవికాలం పూర్తి అయ్యే వరకు ఉపాధిహామీ కూలీలకు చల్లటి త్రాగునీరు పంపిణీ తనవంతుగా సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజు గౌడ్, కోట విజయ్, వేణు, అప్పన్న, సోమల శంకరయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్, బీఎస్పి నాయకులు

## - పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మే 06(తీన్మార్ న్యూస్): మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీఎస్పి పార్టీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి దుబ్బాక ఎంపిటిసి మదూరి జ్యోతిరామచందర్ రావు ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మారిన నాయకులకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుళ్ళ పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో బిఎస్పి మండల అధ్యక్షుడు మేడి సంతోష్, గట్టు రమేష్, గట్టు శ్రీనివాస్, పరుశరాములు, మత్స్యగిరి, ఉపేందర్, అశోక్, నరేందర్, సైదులు, రవి, శివ, ముస్కు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం





వెంకటాపూర్, మే 06 (తీన్మార్ న్యూస్) యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ, లోక్ సభ ఎన్నికల మహబూబాబాద్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సూర్య అన్నగారి ఆదేశాల మేరకు, ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వెంకటాపూర్ మండల చక్రవర్తి పల్లి గ్రామాంలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సాగర్, సహాయ కార్యదర్శి తోట సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్యామ్, మనోజ్, హర్షవర్ధన్, ఓంకార్, సునీల్, శ్రీరం, తిరుపతి, సర్వేషాం, రాజయ్య, రవి, సమ్మయ్య,రమేష్, రామ్మోహన్, రాజు, దేవేందర్ లతో పాటు పలువురు నాయకులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో పేద వర్గాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని, పేదలకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి పల్లి గ్రామం కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లూపస్ వ్యాధిపై ఉచిత అవగాహనా కార్యక్రమం





హన్మకొండ మే 06 (తీన్మార్ న్యూస్): హన్మకొండలోని అపెక్స్ హాస్పిటల్ లో డాక్టర్ విఘ్నేష్ ఎండీ DM (రుమాటోలజిస్ట్) కీళ్ళ వ్యాధి నిపుణులు ఆధ్వర్యంలో లూపస్ వ్యాధి గ్రస్తులకి ప్రదర్శనశాలతో కూడిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా విఘ్నేష్ మాట్లాడుతూ కీళ్ళ వాతంలలో ఒక రకమైన లూపస్ వ్యాధిని అదుపులో ఉంచుకుంటు, ఇతర వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విదంగా ఈ అవగాహణ కార్యక్రమం ఎంతగానో తొడ్పాడుతుందని, ఇందుకోసం మేము ప్రతి సంవత్సరం లూపస్ డే మే 10 సందర్భంగా మేము ముందుగానే మే మొదటి ఆదివారం రోజున ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలకి కీళ్ళ నొప్పులు, వాపులు, జుట్టు ఎక్కువగా రాలడం ముఖం మీద సీతకొక చిలుక ఆకృతిలో ఎర్రటి మచ్చలు, జ్వరం, అలసట ఇటువంటి లక్షణాలు వున్నవారు వెంటనే కీళ్ళ వైద్య నిపుణులు (రుమటాలజిస్ట్)ని సాంప్రదించాలని, చికిత్స ఆలస్యం అయితే ఈ వ్యాధి శరీరంలోని ఇతర అవయవలకు వ్యాపించే అవకాశం వుంది అని చెప్పరు. ఈ వ్యాధి వయసుతో సంబంధం లేకుండ చిన్నవారికైనా పెద్దలకైన వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రదర్శన శాలతో కూడిన ఈ అవగాహన కార్యక్రమం మాకు ఎంతగానోఉపయోగపడుతుందని, అపెక్స్ హాస్పిటల్ యాజమాన్యంనికి డా"విఘ్నేష్ గారు మా కోసం ఈ కార్యక్రమన్ని నిర్వహించడానికి ఎంతగానో కృషి చేసారని లూపస్ వ్యాధి పేషెంట్స్ అన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి


## ప్రజాస్వామ్య సాధనలో పౌరుల ఓటు హక్కే కీలకం

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సంతకాల సేకరణలో పాల్గొన్న కలెక్టర్



ములుగు, మే 06 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగం భారత రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య సాధనలో రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. సోమవారం స్వీప్ నోడల్ ఆఫీసర్ డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన




సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. దీనిలో భాగంగానే స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలలో ఓటు హక్కు పై చైతన్యం తీసుకురావడం జరుగుతుందని, ఈ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన పవిత్రమమే ఓటు హక్కును నేను సద్వినియోగం చేసుకుంటున్నాను అనే నినాదం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని పోలింగ్ శాతంలో ములుగు జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డి పి ఆర్ ఓ రఫిక్, డిపిఎం సతీష్కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి షాక్.. కాంగ్రెస్ లో చేరిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

లోక్ సభ ఎన్నికలకు ముందు హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపికి బిగ్ షాక్ తగిలింది. కీలక నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సోమవారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చక్రవర్తి కాంగ్రెస్ పార్టీ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఆయనకు హస్తం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ పై పోటీ చేశారు. బండి సంజయ్ కి మంచి ఆప్తుడిగా బొమ్మ శ్రీరామ్ కు గుర్తింపు తెచ్చుకున్నాడు.

# పారుపల్లిలో బిఆర్ఎస్ పార్టీకి అపూర్వస్పందన



రాజాపేట, మే 06(తీన్మార్ న్యూస్): భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకై పారుపల్లి లో సోమవారం గడపగడపకు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరు రవి, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, రాపోలు కవిత, తిరుపతి రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, మోత్కుపల్లి నవీన్, భూపతి బాలరాజు, భూపతి కిషన్, ఎండి అస్గర్, కందుకూరి దుర్గయ్య, సోషల్ మీడియా కన్వీనర్, జూకంటి జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో భక్తిశ్రద్ధలతో 16 రోజుల పండుగ మహోత్సవం



నేరేడుచర్ల, మే 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం 16 రోజుల పండుగ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా వైభవంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో గత నెల 21న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించగా నేడు 16 రోజుల పండుగను జరుపుకున్నారు. గ్రామ పురహితులు నెమ్మాని వెంకటరమణ, ఆలయ పూజారి ఆశిష్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పంచామృతాభిషేకాలు, గణపతి పూజ, పుణ్యాహవాచణం, తదితర పూజా కార్యక్రమాలను వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామిలను భక్తులు దర్శించుకున్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ పరిసర ప్రాంతం కోలాహలంగా కనిపించింది. సాయంత్రం సుందరకాండ శ్రీనివాస్ లచే సుందరకాండ పారాయణాన్ని నిర్వహించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్య మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నామాల చరిత్రకు శాసనాలు ఆధారాలు




నల్లగొండ జిల్లా బ్యూరో,మే 06(తీన్మార్ న్యూస్): శాసనాలు, పురావస్తు ఆధారాలే గ్రామ నామాల చరిత్రను నిర్మిస్తాయని ప్రముఖ గ్రామ నామాల పరిశోధకుడు డాక్టర్ మండల స్వామి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా, నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో ఉన్న రుద్రమదేవి మరణ ప్రస్తావన ఉన్న శాసనాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల స్వామి మాట్లాడుతూ చారిత్రకంగా చందుపట్ల గ్రామం ఎంతో సుప్రసిద్ధమైనది అన్నారు. ఈ గ్రామ చరిత్రను ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రుద్రమదేవి శాసనాన్ని వెలుగులోకి తీసుకురావడానికి కృషిచేసిన గ్రామానికి చెందిన యువ పరిశోధకుడు డాక్టర్ టంగుటూరి సైదులును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రముఖ పరిశోధకుడు కనకటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యునిపై భారీ సౌరతుఫానులు..

## భూమికి ముప్పు తప్పదా..?

ఈ భూమి మీద జీవరాశి మనుగడలో కాంతి ప్రధాన పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ భూమి మీద జీవరాసి బతకడానికి గాలి, నీరు, ఆహారం అవసరం. అయితే ఆ భూమిపై జీవరాసి పుట్టుకకు కాంతి చాలా అవసరం. ఒక్క మాటలో చెప్పాలంటే.. సూర్యుడికి భూమికి మధ్య ఉన్న సంబంధం భూమిపై ఉండే జీవవైవిధ్యం, సముద్ర ప్రవాహాలు, వాతావరణాన్ని నడిపిస్తుంది. కాగా సూర్యుడు భూమికి చాలా దగ్గరగా ఉన్న ఓ నక్షత్రం. అందుకే సూర్యుడు ప్రకాశిస్తూ ఉంటాడు. ఇక ఎప్పుడూ భగభగ మండుతూ ఉండే భానుడు ప్రతి 11 సంవత్సరాలకు ఒకసారి కొత్త సౌర చక్రంలోకి ప్రవేశిస్తాడు. దీని కారణంగా సూర్యుడి అయస్కాంత క్షేత్రం మారుతుంది. అంటే సూర్యుని ఉత్తర, దక్షిణ ధ్రువాల స్థానాలు మారతాయి. దీని కారణంగా కొత్తగా ఏర్పడే సౌర వ్యవస్థలో గ్రహాలు కూడా భాగం అవుతాయి. అయితే ప్రస్తుతం నడుస్తోన్న సౌర చక్రంలో కార్యకలాపాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. సూర్యుడి ఏర్పడ్డుతున్న సౌరతుఫానులు భూమిపై ఉన్న సాధారణ జీవరాశిపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం, అనగా మే 2, 3 తేదిల్లో సూర్యునిపైన సన్‌స్పాట్ %ూా=%3663 వద్ద అత్యంత శక్తివంతమైన



భారీ సౌరతుఫానులు ఏర్పడ్డాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

కాగా ఈ సౌరతుఫానుల వల్ల భూమికి ప్రమాదం పొంచి ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మే 2న ఏర్పడిన మొదటి సౌరతుఫానును %శ%- తరగతికి చెందిన సౌరజ్వాలగా పరిగనించారు. అలానే ఇది సౌర జ్వాలల్లోకెల్లా అత్యంత శక్తివంతమైందని పేర్కొన్నారు. కాగా ఈ సౌరజ్వాల ఆస్ట్రేలియా, జపాన్, చైనాలో చాలా వరకు షార్ట్‌వేవ్ రేడియో బ్లాక్‌అవుట్‌లకు కారణమవుతుందని వెల్లడించారు.

# మానవాళి ముంగిట 'ఎల్ నినో' ముప్పు

ప్రపంచ వాతావరణ సంస్థ (వరల్డ్ మెటీరొలాజికల్ ఆర్గనైజేషన్, డబ్ల్యూయంఓ) విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ ఏడాది చివరలో 'ఎల్ నినో' అనబడే వాతావరణ ప్రతికూల మార్పు రావచ్చుననే విషయం ప్రపంచ మానవాళిని భయపెడుతున్నది.

'ఎల్ నినో' ఏర్పడితే నైరుతి రుతుపవనాలు బలహీనపడి, భారతదేశంలో తక్కువ వర్షపాతం నమోదై వ్యవసాయం దెబ్బతిని, కరువులు సంభవిస్తాయనే నిర్ధారణకు వచ్చారు సైంటిస్టులు.

మార్చి మొదటి వారం నుంచి ఇండియాలోని 13 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అతిగా వేడెక్కడం గమనించారు. మూడేళ్ల తరువాత 2023 మార్చిలో 'లా నినా' ముగిసి రానున్న రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం ప్రారంభం అవుతుందని అంచనా వేస్తున్నారు. 'ఎల్ నినో, లా నినా సదరన్ ఆసిలేషన్ (ఈయన్‌యస్ఓ)' వలయాల ప్రభావంతో 2023 మే, జూన్‌లో తటస్థ స్థితి నుంచి 'ఎల్ నినో' బలపడుతూ సెప్టెంబర్ నాటికి 80 శాతం పెరిగే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. 'ఎల్ నినో, లా నినా సదరన్ ఆసిలేషన్ (ఈయన్‌యస్ఓ)' వలయాల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలు వాతావరణ మార్పులకు లోనవుతాయని వర్ణించబడింది. గత మూడేళ్లుగా కొనసాగుతున్న 'లా నినా' ప్రభావం క్రమంగా తగ్గుతూ రానున్న రోజుల్లో 'ఎల్ నినో' చక్రం పునరావృతం కావచ్చని తెలుస్తున్నది.

**'ఎల్ నినో', 'లా నినా' అంటే**

గత 8 ఏండ్లలో ప్రపంచం అధిక ఉష్ణోగ్రతలను నమోదు చేసిందని, 'లా నినా' ప్రభావంతో గత 3-ఏండ్లలో కొంత వరకు ఉష్ణోగ్రతలు తగ్గడం, అధిక వర్షపాతం నమోదు కావడం గమనించారు. 2016లో 'ఎల్ నినో' ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం చూశాం. రానున్న ఏండ్లలో 'ఎల్ నినో' ప్రభావం పెరుగుతూ ప్రపంచవ్యాప్తంగా వేడి గాలులు, ప్రతికూల వాతావరణ మార్పులు, కరువు కాటకాలు, కొన్ని ప్రాంతాల్లో అకాల వర్ష భీభత్సాలు ఎదురుకావచ్చని హెచ్చరిస్తున్నారు. 'ఎల్ నినో' అనబడే స్పానిష్ పదానికి 'లిటిల్ బాయ్' అని, 'లా నినా' పదానికి 'లిటిల్ గర్ల్' అని అర్థాలు ఉన్నాయి. సహజ సిద్ధంగా కేంద్ర తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్ర ఉపరితలం అధిక తాపాన్ని లేదా వేడిని పొందడాన్ని 'ఎల్ నినో'గా అర్థం చేసుకోవాలి. సగటున ప్రతి 2 నుండి 7 ఏండ్లలో ఒకసారి ఏర్పడే 'ఎల్ నినో' ప్రభావంతో దక్షిణ ఆసియా, ఆస్ట్రేలియా,




ఇండోనేషియా ప్రాంతాలు తీవ్ర కరువును ఎదుర్కొంటాయి. దీని ప్రభావంతో సముద్ర ఉపరితల జలాలు వేడెక్కి పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో హరికేన్లు కూడా రావచ్చని తెలుస్తున్నది. 'ఎల్ నినో లా నినా సదరన్ ఆసిలేషన్' వలయాల మూలంగా వేడి తగ్గుతూ చల్లదనం అనుభవంలోకి రావడాన్ని 'లా నినా' అని అర్థం చేసుకోవాలి. 'లా నినా' ప్రభావంతో సముద్ర ఉపరితలం చల్లబడి అధిక వర్షాలతో పాటు భూతాపం కూడా తగ్గడం గమనించవచ్చు.

**దేశంపై వీటి ప్రభావం**

గ్రీన్ హౌజ్ వాయువుల ఉద్గారాలతో భూతాపం పెరగడం, వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకోవడంతో ప్రపంచ మానవాళి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం తప్పనిసరి అవుతున్నది. 2022, 2026ల మధ్య ఉష్ణోగ్రతలు తాత్కాలికంగా 1.5 డిగ్రీల సెల్సియస్ పెరగవచ్చని, దీనివల్ల జరిగే వాతావరణ ప్రతికూల మార్పులతో పరిస్థితులు మరింత విషమించవచ్చని అంచనా వేస్తున్నారు. 'ఎల్ నినో' ఏర్పడిన ప్రతిసారి వర్షపాతం తగ్గుతుందనే నియమం కూడా ఏమీ లేదు. 1951 నుంచి నేటి వరకు ఏర్పడిన 15 'ఎల్ నినో' సందర్భాల్లో 6 'ఎల్ నినో'ల కాలంలో సాధారణ లేదా అంత కన్న ఎక్కువ వర్షపాతం నమోదు కావడం గమనించారు. 'ఎల్ నినో' ప్రభావంతో ప్రతికూల వాతావరణం, కరువులు, తక్కువ వర్షపాతం, ఉష్ణోగ్రతలు పెరగడం లాంటి కారణాలతో ప్రపంచ మానవాళి ఆహార భద్రతపై తీవ్ర విఘాతం కలుగుతుందని విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు చేయి చేయి కలిపి వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించేలా సకాలంలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రపంచ వాతావరణ సంస్థతో పాటు పౌర సమాజం కోరుకుంటున్నది.

# ఇరాన్‌లో చేపల వర్షం! రోడ్లపై చేపలు పడుతున్న వాహనదారులు..

ఎప్పుడైనా ఆకాశం నుంచి వర్షంతో పాటు చేపలు కూడా పడటం చూశారా? అయితే, ఇరాన్ వాసులకు మాత్రం ఈ అనుభవం ఎదురైంది. ఇరాన్‌లో తాజాగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇరాన్‌లోని యాసుజ్ ప్రాంతంలో వర్షంతో పాటు చేపలు కూడా పడుతున్నాయి. అక్కడి ప్రాంతం వారు మొదట ఇది చూసి షాక్ అయ్యారు. తర్వాత రోడ్లపైకి వచ్చి చేపలు పడుతున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. దీనిని ప్రకృతి అద్భుతం అని పిలుస్తున్నారు. వాతావరణ మార్పుల ప్రభావం కారణంగా ఇలా జరుగుతుందని నెటిజన్లు అభిప్రాయం చెబుతున్నారు. ఇప్పుడు చేపలు పట్టేందుకు సముద్రంలోకి వెళ్లాల్సిన అవసరం ఉండదని, ఆకాశం వైపు చూడాల్సిందేనని కొందరు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. తమ ప్రాంతంలో కూడా ఈ విధంగా వర్షం కురిస్తే బాగుండేదని, ఫ్రీగా చేపలు పట్టుకునే వాళ్లమని ఫిష్ లవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఈ తరహా చేపల వర్షాలు ఇంతకు ముందు కూడా పలు ప్రాంతాల్లో కురిశాయి. సముద్రాలు, నదులు,



చెరువులు ఉన్న ప్రదేశాల్లో సుడి గాలులు వచ్చినప్పుడు అవి చేపలను పైకి పోతాయి.. మేఘాలతో పాటు ఆకాశంలో కొన్ని కిలోమీటర్లు ట్రావెల్ చేస్తాయి. తర్వాత భూమిపై వర్షంతో పాటు చేపలు కూడా పడుతాయని నిపుణులు చెబుతున్నారు.

# పాఠశాల విద్య గాడిన పడేనా?

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సామాజిక బాధ్యతగా విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎలా ఉండాలో సూచిస్తూ ప్రతిపాదనలను నాటి ప్రభుత్వానికి సమర్పించారు. వాటిని ఆనాటి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. కేవలం గురుకుల విద్యా వ్యవస్థను మాత్రమే ప్రోత్సహిస్తూ వచ్చింది. ఫలితంగా అప్పటికే కొనసాగుతున్న పాఠశాల విద్య నిర్లక్ష్యానికి గురైంది.

ప్రభుత్వ అధికారిక లెక్కలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు మనకు కనబడుతున్నాయి. 13,374 పాఠశాలల్లో 50 మంది లోపే పిల్లలు(%ూా,ఖూా,నూా% అన్ని కలిపి)5,821 బడుల్లో ఒకే టీచర్,1213 పాఠశాలలు జీరో బడులు(పిల్లలు లేనివి) ఉన్నాయి. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్టుగా తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యా రంగం గాడి తప్పడానికి కారణాలుగా గత దశాబ్ద కాలంలో కేవలం గురుకులాలను ప్రోత్సహిస్తూ మిగతా బడులను నిర్లక్ష్యం చేయడం, మౌలిక సదుపాయాల కొరత, టీచర్ల కొరత, పర్యవేక్షణ లోపం, సత్ఫలితాలను ఇవ్వని పథకాల అమలు, ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు ఏర్పడిన అభిప్రాయం, బడులకు సరిపోయే బడ్జెట్ కేటాయించకపోవడం వంటివి ఉన్నాయి. ఫలితంగా ప్రభుత్వ బడులకు ఆదరణ తగ్గి ప్రతి ఏటా జీరో బడులు పెరుగుతున్నాయి.

**విద్యారంగ కేటాయింపులు తక్కువే!**

తెలంగాణ రాష్ట్రంలో పదిమంది విద్యార్థులకి 8 మంది టీచర్లు ఉన్నారని, 130 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని తరచూ వార్తాపత్రికల్లో ఇలాంటి కథనాలు మనం చూస్తున్నాం. ప్రతి విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అయా జిల్లాలలోని మండలాన్ని యూనిట్‌గా చేసుకొని ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి తాత్కాలికంగా ఉపాధ్యాయుల కొరతను విద్యాశాఖ తీర్చుతుంది. ఉపాధ్యాయులు అందుబాటులో లేని బడుల్లో విద్యా వాలంటీర్లను నియమిస్తుంది. కానీ దీనికి శాశ్వతమైన పరిష్కారంగా ఉపాధ్యాయుల నియామకాలు మాత్రం చేయలేదు. తెలంగాణ రాష్ట్ర గత బడ్జెట్‌లో విద్యారంగానికి 6.24% నిధులు కేటాయించగా ఈ సారి ?21,389 (7.75%) కోట్లు కేటాయించారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసారి 1.51% అధిక నిధులు విద్యారంగానికి కేటాయించారు. ప్రతి మండలానికి అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేస్తామని దానికి నిధులు కేటాయించడం సంతోషమే, కానీ ప్రస్తుతం కొనసాగుతున్న పాఠశాలలకు మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాల్సి ఉంది. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం విద్యా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దేశంలోని టాప్ 20 రాష్ట్రాలలో తెలంగాణ తన బడ్జెట్‌లో



విద్యారంగానికి అత్యల్పంగా 7.75% నిధులను కేటాయించింది. ఢిల్లీ 21.1%, కర్ణాటక 11%, ఆంధ్రప్రదేశ్(12.6%), కేరళ(14%), తమిళనాడు(14.1%) రాష్ట్రాలు విద్యారంగా అభివృద్ధికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకి అత్యధిక నిధులు కేటాయించాయి. ఆ రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్ర విద్యారంగ కేటాయింపులు చాలా తక్కువ. రాబోయే రోజుల్లో విద్యారంగానికి అత్యధిక బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉంది.

**గాడి తప్పిన విద్యారంగం..**

అలాగే ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాల పెంపు కోసం ప్రతి సంవత్సరం వృత్యంతర శిక్షణలను ఇస్తూ, పర్యవేక్షణ అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తే సత్ఫలితాలు సాధించవచ్చు. పర్యవేక్షణ అధికారులుగా బోధనా అనుభవం లేని వారిని నియమిస్తే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంటుంది. జిల్లా, మండల స్థాయి పర్యవేక్షణ అధికారులుగా బోధనా అనుభవం గల వారిని మాత్రమే నియమించాలి. క్షేత్రస్థాయి పరిస్థితుల్ని విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకోవాలంటే బోధనా అనుభవం ఉన్న అధికారులతో మాత్రమే సాధ్యమవుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ చేయాలంటే రాష్ట్రస్థాయిలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావులు, ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులైన టీచర్లతో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి వారి సలహా, సూచనలతో విద్యారంగాన్ని పటిష్టపరుస్తూ పాఠశాల విద్యను సంక్షోభం నుంచి గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధుల కేటాయింపు, మౌలిక సౌకర్యాల కల్పన, ఉపాధ్యాయ శిక్షణ, ఉపాధ్యాయ నియామకాలు, పర్యవేక్షణ, ప్రైవేటు బడుల్లో ప్రభుత్వ వాటి పుస్తకాలు వాడేలా చర్యలు తీసుకోవాలి, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గాడి తప్పిన పాఠశాల విద్యారంగాన్ని కాపాడుతుందని ఆశిద్దాం.

# 6 నెలల్లో కరోనా టీకా ఎలా సాధ్యం?

## వ్యాక్సిన్ పరిశోధనలో నిజానిజాలు..

ప్రపంచాన్ని వణికించిన కొవిడ్-19 మహమ్మారికి విరుగుడుగా కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ని శాస్త్రజ్ఞులు శరవేగంగా కనిపెట్టారు. తక్కువ కాలంలోనే కోట్లాదిమంది తీసుకున్న ఈ వ్యాక్సిన్ ప్రాణాంతకమైన దుష్ప్రభావాలను కలిగిస్తోందని తొలి నుంచి వార్తలు వచ్చాయి. తాజాగా కొవిషీల్డ్ తయారు చేసిన బ్రిటిష్ ఫార్మా సంస్థ ఆస్ట్రాజనకానెకా వీటిని అంగీకరించింది. అరుదైన సందర్భాల్లో రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గిపోవడం వంటి పరిస్థితికి కొవిషీల్డ్ కారణమవుతుందని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నట్టు బ్రిటన్ పత్రిక టెలిగ్రాఫ్ నివేదించింది. ప్రపంచవ్యాప్తంగా కరోనా విజృంభిస్తున్న సమయంలో బ్రిటిష్ ఫార్మా కంపెనీకి చెందిన ఆస్ట్రాజనకానెకా టీకా కనిపెట్టింది. దీనిని యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, బ్రిటీష్-స్వీడిష్ ఫార్మా కంపెనీ ఆస్ట్రాజనకానెకా... చింపాంజీ అడెనోవైరస్‌ని వెక్టర్‌గా ఉపయోగించి అభివృద్ధి చేశారు. ఈ టీకాను జామీ స్కాట్ అనే వ్యక్తికి మొదటగా వేశారు. అలా ఆ కంపెనీ అభివృద్ధి చేసిన ఆ టీకానే.. కొవిషీల్డ్, వాక్స్‌జెవ్రియా బ్రాండ్ పేర్లతో ఇతర దేశాల్లో విక్రయించారు. 18 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దవారిలో కొవిడ్-19ని నిరోధించడానికి ఇన్‌ఫెక్షన్ నుండి రక్షణను అందించడానికి ఉపయోగించబడుతుంది. ఈ ఔషధాన్ని డెల్టాయిడ్ కండరం (పై చేయి) లోకి ఇంట్రామస్కులర్ ఇంజెక్షన్ ద్వారా రెండు 0.5 %ఎశ్రీ% మోతాదుల ద్వారా శరీరంలోకి చొప్పిస్తారు. 2020 డిసెంబర్ 30న, కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ని బ్రిటన్ టీకా కార్యక్రమంలో ఉపయోగం కోసం మొదట ఆమోదించారు. ట్రయల్ వెలుపల మొదటి టీకాను 2021 జనవరి 4న నిర్వహించారు. అప్పటి నుండి టీకా వేయడం మొదలైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా 2022 జనవరి నాటికి, ప్రపంచ వ్యాప్తంగా 170 కంటే ఎక్కువ దేశాలకు 2.5 బిలియన్ల (250 కోట్లు) కంటే ఎక్కువ మోతాదుల వ్యాక్సిన్ విడుదల చేయబడింది.

**టీకా వేసినా కరోనా**

సాధారణంగా, వ్యాక్సిన్ తయారీ పరిశోధనకు సాధారణంగా 13 సంవత్సరాల కాలం పడుతుంది. కానీ 6 నెలల్లో కరోనాకు కొవిషీల్డ్ వ్యాక్సిన్ ఏ విధంగా తయారు చేశారు అనేది ప్రశ్న. ఎంతవరకు సేఫ్టీ, ఎఫికెసి వున్నాయి అనేది ప్రశ్నే? కొవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకున్న వారికి కూడా కొందరికి మళ్ళీ కరోనా వచ్చింది. టీకా వేశాక యువకులలో చాలా అరుదైన దుష్ప్రభావాలపై ఆందోళనల కారణంగా కొన్ని దేశాలు తీవ్రమైన %జూఎ×ణ%-19 వ్యాక్సిన్‌ని అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్న వృద్ధులకు మాత్రమే దాని వినియోగాన్ని పరిమితం చేశాయి. యూకె మెడిసిన్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ రెగ్యులేటరీ ఏజెన్సీ 2021 ఏప్రిల్ 14 నాటికి దుష్ప్రభావాలకు సంబంధించి దాదాపు 21.2 మిలియన్ల వ్యాక్సిన్‌లలో 268 నివేదికలను కలిగి ఉంది. చాలా అరుదైన సందర్భాల్లో ప్లేట్లెట్స్ పడిపోవడం, ఎంబాలిక్, థ్రోంబోటిక్ సంఘటనలు రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని కలిగి ఉన్నాయి. యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ ప్రకారం, 2021 ఏప్రిల్ 14 నాటికి, యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో టీకాలు వేసిన 34 మిలియన్ల మందిలో మొత్తం




222 అత్యంత అరుదైన రక్తం గడ్డకట్టడం కేసులు నమోదయ్యాయి.

**వ్యాక్సిన్‌ని నిలిపివేసిన దేశాలు**

కొవిషీల్డ్ వ్యాక్సిన్‌లో ప్రాణాంతక దుష్ప్రభావాలు సంభవిస్తున్నాయని తెలిశాక, ప్రపంచంలోని అనేక దేశాలు కరోనా టీకాలు వేయడం నిలిపివేశాయి. 2021లోనే దక్షిణాఫ్రికా, కెనడా, మలేషియా, నార్వే, డేనిష్, ఆస్ట్రియా తదితర దేశాలు ఈ వ్యాక్సిన్ వాడకాన్ని నిలిపివేశాయి. తమ తమ దేశాల్లోని ప్రధాన స్రవంతి టీకా కార్యక్రమం నుంచి కొవిషీల్డ్‌ని తొలగించాయి. కొన్నిదేశాలయితే శాశ్వతంగా నిషేధించాయి. బ్రిటన్ హైకోర్టులో కోవిషీల్డ్ వ్యాక్సిన్‌పై 51 కేసులు దాఖలయ్యాయి. కొవిషీల్డ్ వ్యాక్సిన్‌పై జామీ స్కాట్ అనే వ్యక్తి మొదటి కేసును వేశాడు. 2021 ఏప్రిల్‌లో తాను వ్యాక్సిన్ తీసుకొన్నాక , దాని వల్ల రక్తం గడ్డకట్టి మెదడుకు శాశ్వతంగా గాయమైందని అతడు ఆరోపించారు. టీకా వల్ల తాను లేవలేని పరిస్థితికి చేరుకున్నానని, తాను చనిపోతానని వైద్యులు చెప్పారని పేర్కొన్నాడు. బ్రిటన్ హైకోర్టులో ఆస్ట్రాజనకానెకా వ్యాక్సిన్ మరణాలు, తీవ్ర దుష్ప్రభావాలకు కారణమైందని ఆరోపిస్తూ అనేక సందర్భాల్లో దాదాపు 51 కేసులు దాఖలయ్యాయి.

**క్లినికల్ ట్రయల్స్ ఏవి?**

డ్రగ్ డిస్కవరీ ప్రక్రియ(కొత్త వ్యాక్సిన్ ను కనిపెట్టడం చాలా సుదీర్ఘమైన ప్రక్రియ, దీనికి గరిష్టంగా 13 సంవత్సరాలు పట్టవచ్చు. సాధారణంగా, ప్రతి 5,000 ఔషధాలలో 1 మాత్రమే మార్కెట్ ఆమోదం దశకు చేరుకుంటుంది. 1) ప్రీ క్లినికల్ దశలో జంతువుల మీద ప్రయోగాలు జరుగుతాయి. 2) క్లినికల్ ట్రయల్స్ దశలో మనుషుల మీద ప్రయోగాలు జరుగుతాయి. నిజానికి క్లినికల్ ట్రయల్స్ నాలుగు దశలలో జరుగుతాయి:

- ఫేజ్ I ట్రయల్స్ ... సాధారణంగా 30-80 ఆరోగ్యకరమైన వాలంటీర్లలో, సేఫ్టీ మరియు డోసేజ్ మోతాదును నిర్ణయిస్తాయి.
- ఫేజ్ II ట్రయల్స్ ... 100-300 ఆరోగ్యకరమైన వాలంటీర్లలో వ్యాక్సిన్ సమర్థతను పరీక్షిస్తారు
- ఫేజ్ III ట్రయల్స్ .. పెద్దవి,5000-10000 వాలంటీర్లలో వ్యాక్సిన్ సమర్థతను పరీక్షిస్తారు లక్షిత వ్యాధి ఉన్న రోగులలో తగినంత పెద్ద సంఖ్యలో భద్రత మరియు సమర్థతను నిర్ణయించడానికి కీలకమైన ట్రయల్స్. భద్రత, సమర్థత తగినంతగా నిరూపించబడినట్లయితే, క్లినికల్ టెస్టింగ్ ఈ దశలో ఆగిపోవచ్చు. ఇది కొత్త డ్రగ్ అప్లికేషన్ దశకు చేరుకుంటుంది.
- ఫేజ్ IV ట్రయల్స్ ... పోస్ట్-అప్రూవల్ ట్రయల్స్, వీటిని మార్కెట్ అనంతర నిఘా అధ్యయనాలు అని కూడా పిలుస్తారు. వ్యాక్సిన్ మార్కెట్లోకి వచ్చాక పేషంట్స్ లో వచ్చే దుష్పరిణామాలు గురించి తెలుపుతుంది. కానీ ఇవేవి లేకుండానే.. భారత మార్కెట్లోకి ప్రవేశించి దాదాపు 80 కోట్ల మంది వినియోగించిన ఈ వ్యాక్సిన్‌పై ఇలాంటి వార్తలు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అయితే దేశంలోని పది లక్షల మంది టీకా వేయించుకుంటే వారిలో కేవలం ఏడుగురికి మాత్రమే సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని, పైగా సైడ్ ఎఫెక్ట్ మొదటి డోస్ తీసుకున్న వారం రోజుల లోపే ఉంటుందని.. కానీ మనదేశంలో దాదాపు అందరూ రెండు మూడు డోసులు తీసుకున్నారని వారిలో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపించలేదని మాజీ సైంటిస్టుల ప్రకటనలు కాస్తా ఉపశమనాన్ని ఇస్తున్నాయి.

# రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు వార్తలపై ఫుల్ క్లారిటీ ఇచ్చిన బీజేపీ సీఎం

బీజేపీ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తోందంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు ఉత్తరాఖాండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన తెలంగాణలో క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్లు రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశం బీజేపీకి, ప్రధాని మోడీకి లేదని క్లారిటీ ఇచ్చారు. ఎప్పటి నుంచో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మోడీ ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. వారి కోసం ఎన్నో పథకాలను కూడా ప్రధాని ప్రారంభించారని తెలిపారు.

బీజేపీ రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ఎవరైతే అసత్యాలు, భ్రమలు వ్యాప్తి చేస్తున్నారో, ప్రజల్లో తప్పుడు సందేహాలు వచ్చేలా చేస్తున్నారో వారిపై సమీప భవిష్యత్‌లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో కొందరు ఫేక్ వీడియోలు తయారు చేస్తున్నారని, ఇటీవల కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షాకు సంబంధించి ఓ నకిలీ వీడియో తయారు చేశారన్నారు. అమిత్ షా ఫేక్ వీడియో వ్యవహారంపై విచారణ జరుగుతోందని, తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# టీమిండియా కొత్త జెర్సీ వచ్చేసిందోచ్..!

## కొత్త కలర్, కొత్త థీమ్.. లుక్ అదుర్స్

ప్రస్తుతం క్రికెట్ లవర్స్ అంతా ఐపీఎల్ ఈవెంట్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, ఐపీఎల్ తరువాతే అసలు యుద్ధం మొదలు కాబోతోంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా హోస్ట్ చేస్తున్న టీ20 ప్రపంచ కప్ జూన్ 1 నుంచి ప్రారంభం కాబోతోంది.

పొట్టి ఓవర్ల సమరానికి కనీసం నెల రోజుల సమయం కూడా లేదు. ఇప్పటికే దాదాపుగా అన్ని జట్లు 15 మందితో కూడిన స్క్వాడ్ ను ప్రకటించారు. అదేవిధంగా అన్ని జట్లతో పాటు బీసీసీఐ కూడా ఏప్రిల్ 30న తుది జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ కెప్టెన్‌గా 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలోనే టీ20 వరల్డ్ కప్ సందర్భంగా ఆటగాళ్లు కొత్త జెర్సీల్లో కనబడనున్నారు. ఈ మేరకు బీసీసీఐ విడుదల చేసిన సరికొత్త జెర్సీల ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. భుజాలు, చేతులపై కాషాయ రంగు, వాటిపై తెల్లని చారలు, మిగతా అంతా బ్లూ కలర్‌లో జెర్సీ లుక్



అదిరింది. అయితే, అచ్చం ఇలాంటి ప్యాట్రన్ కలిగిన జెర్సీని టీమిండియా ఆటగాళ్లు 2019 వరల్డ్ కప్ సమయంలో ధరించారు.

# పోరాడే స్కోరు చేసిన హైదరాబాద్.. ముంబై ముందు లక్ష్యం ఎంతంటే?

ఐపీఎల్-17లో భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు తడబడ్డారు. ముంబై వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై బౌలింగ్ ఎంచుకోగా..

ముందుగా హైదరాబాద్ జట్టు బ్యాటింగ్‌కు దిగింది. ముంబై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌తో హైదరాబాద్‌ను నిలువరించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో ఎస్ఆర్‌హెచ్ 8 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(48), కెప్టెన్ పాట్ కమిన్స్(35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో హైదరాబాద్ ఆ స్కోరైనా చేయగలిగింది. తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి(20), అభిషేక్ శర్మ(11), క్లాసెన్(2) తమ స్థాయి ప్రదర్శన చేయడంలో నిరాశపరిచారు. దీంతో హైదరాబాద్ పోరాడే స్కోరు మాత్రమే చేయగలిగింది. ముంబై ముందు 174 పరుగుల



టార్గెట్ పెట్టింది. ముంబై బౌలర్లలో హార్దిక్ పాండ్యా, స్పిన్నర్ పీయూశ్ చావ్లా మూడేసి వికెట్లతో సత్తాచాటారు.

# మహిళా రిజర్వేషన్లు తగ్గించిందెవరు..!?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3 నెంబర్ జీవో జారీచేసి హారిజాంటల్ రిజర్వేషన్స్ అమలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం చేస్తున్నదని రాష్ట్రంలో మహిళా రిజర్వేషన్లలో కోత విధించారని పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.

మరి రేవంత్ ప్రభుత్వం నిజంగానే మహిళా రిజర్వేషన్లను తగ్గించిందా? ఉద్యోగ నియామకాల్లో మహిళలకు నిజంగానే అన్యాయం చేస్తున్నదా? రాష్ట్రంలోని మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్స్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చాయి అమలుకు దారితీసిన కారణాలేంటి తదితర విషయాలను పరిశీలిద్దాం! భారత రాజ్యాంగం ఆర్టికల్ 16(4) ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఉద్యోగ నియామకాల్లో కల్పించే రిజర్వేషన్లను సోషల్ రిజర్వేషన్లుగా పరిగణిస్తారు. ఈ సోషల్ రిజర్వేషన్లను వర్టికల్ విధానంలో అమలు చేస్తారు. వర్టికల్ రిజర్వేషన్ విధానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు నాన్-రిజర్వుడ్ పోస్టులకు తమ ప్రతిభ ఆధారంగా ఎంపికైతే, సదరు పోస్టులను వారికి నిర్దేశించిన రిజర్వుడ్ కోటాలో లెక్కించరు. రిజర్వుడ్ కోటా పోస్టులను తగ్గించరు కూడా. ఓపెన్ కాంపిటీషన్‌లో ఎంతమంది అభ్యర్థులు ఎంపికైనా రిజర్వేషన్ కోటా పూర్తయినట్లు కాదు. ఈ అభ్యర్థులను లెక్కలోకి తీసుకోకుండానే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికి నిర్దేశించిన మొత్తం రిజర్వుడ్ పోస్టులను సైతం వారితో భర్తీ చేయాల్సిందే. దీన్నే వర్టికల్ విధానంగా పేర్కొంటారు.

**హారిజాంటల్ విధానంలో..** ఇక, ఆర్టికల్ 16(1) లేదా 15(3) ప్రకారం ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ మరియు మహిళలకు ఉద్యోగ నియామకాల్లో కల్పించే రిజర్వేషన్లను స్పెషల్ రిజర్వేషన్లుగా పరిగణిస్తారు. ఈ స్పెషల్ రిజర్వేషన్లను హారిజాంటల్ విధానంలో అమలు చేయాలని పేర్కొంటూ రాజేష్ కుమార్ దరియా వర్సెస్ రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని రిట్ పిటిషన్ నం.27844 ఆఫ్ 2022 రిట్ పిటిషన్ నం.38502 ఆఫ్ 2022లో ప్రభుత్వాన్ని, టీఎస్పీఎస్సీ రాష్ట్ర హైకోర్టు అక్టోబర్ 14, 2022 నాడు ఆదేశించింది. మహిళలు, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ అభ్యర్థులు తమ మెరిట్‌తో ఓపెన్ కోటాలో సెలెక్టయ్యే పోస్టులను వారికి నిర్దేశించిన రిజర్వుడ్ కోటా పోస్టుల నుంచి తగ్గించి, మిగతా పోస్టులను మాత్రమే రిజర్వేషన్లతో భర్తీ చేయాలని చెప్పేదే హారిజాంటల్ విధానం. ఉదాహరణకు, ఒక కేటగిరి ఉద్యోగ నియామకాల్లో మహిళలకు 25 పోస్టులు రిజర్వుడ్ కోటాలో భర్తీ చేయాల్సి ఉందనుకుందాం. ఓపెన్ కాంపిటీషన్‌లోనే 25 లేదా అంతకుమించి మహిళా అభ్యర్థులు సెలెక్టయితే,ఇక మహిళలకు రిజర్వుడ్ కోటా ఉండదు.మహిళా కోటా పూర్తిగా భర్తీ అయినట్లే భావిసారు.ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్అభ్యర్థులకు సైతం ఈనిబంధనే వర్తిస్తుంది.

**కేసీఆర్ హయాంలోనే ఉత్తర్వులు!**

సుప్రీంకోర్టు తీర్పు, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాల్లో 33.33 % శాతం మహిళా రిజర్వేషన్లను హారిజాంటల్ విధానంలో అమలు చేయాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని ఆదేశిస్తూ కేసీఆర్ ప్రభుత్వం, %వీవఎశీ చీశీ. 7593/రావతీ.ఱ/ూ2/2022 ఱఖ్వం%: 02-12-2022 నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మెమోతో కేసీఆర్ ప్రభుత్వమే మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్లను అమల్లోకి తెచ్చింది. దీని కొనసాగింపుగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 ఫిబ్రవరి 10న 3వ నెంబర్ జీవో జారీ చేసింది. మహిళా రిజర్వేషన్ల అంశంలో వాస్తవాలు ఇవి కాగా, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వమే హారిజాంటల్ రిజర్వేషన్లను అమల్లోకి తెచ్చి అన్యాయం చేస్తోందంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వాన్ని విమర్శించడం, నిరాహారదీక్షలకు దిగడం ద్వారా వారు తమ సహజ గుణాన్ని మరోసారి బయట పెట్టుకున్నారు. అబద్ధాలు, అవాస్తవాలు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టవచ్చని వారు ఇంకా నమ్ముతున్నట్టున్నారు. పదేళ్లపాటు



పారదర్శకతకు పాతరేసి, జీవోలను దాచిపెట్టి, చీకటి పాలన చేసిన వారి నైజాన్ని ప్రజలు అప్పుడే మర్చిపోలేదు. హారిజాంటల్ విధానంలో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని 2022లో తమ ప్రభుత్వ హయాంలోనే ఉత్తర్వులు జారీ చేసిన విషయం దాచిపెట్టి కొత్త ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ఆ పార్టీ నేతలు ఉద్దేశ్యపూర్వకంగా యత్నించినట్లు స్పష్టమవుతోంది.

**సీఎం సీరియస్‌గా తీసుకోవాలి!**

బీఆర్ఎస్ పార్టీ నేతలు మహిళా రిజర్వేషన్లపై అబద్ధపు ప్రచారాలతో నిరాహారదీక్షలకు కూర్చొని ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళా వ్యతిరేకిగా చిత్రీకరిస్తుంటే, రాష్ట్ర ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో తెలియదు. ఇంత అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నా ముఖ్యమంత్రికి వాస్తవాలు వివరించి అబద్ధపు ప్రచారానికి అడ్డుకట్ట వేసే చర్యలు అధికారులు ఎందుకు తీసుకోలేదో అర్థం కాదు. ఇందులో కుమ్మక్కు కోణం ఉందేమోనన్న అనుమానం కలుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. మహిళా రిజర్వేషన్ వంటి సున్నితమైన అంశంలో ప్రధాన ప్రతిపక్షం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంటే, వాస్తవాలను ప్రజలకు వెల్లడించేందుకు తనకెందుకు బ్రీఫ్ చేయలేదో సంబంధిత అధికారుల నుంచి సీఎం వెంటనే వివరణ కోరాలి. మళ్ళీ ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి


### పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట టౌన్, మే 6 : పార్లమెంట్ ఎన్నిక లకు పోలింగ్ స్టేషన్లలో అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

సింగారం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం లో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో ఫ్లోరింగ్, టాయిలెట్స్, తాగునీరు మౌలిక వసతులు కల్పించాలన్నారు. అలాగే వయోవృద్ధుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శు లు పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్‌లోకి వెళ్లరాదని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఆశ కార్యకర్తలు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు ఉంచాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల ఉన్నారు.

**ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి**

ఎన్నికలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఎన్నికలు 13న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఉంటుందన్నారు. ముందుగా మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఈవీఎంల నిర్వహణ, వివిధ రకాల ఫాంలు రాయడంలో ఏదైనా అనుమానం వచ్చినా మాస్టర్ ట్రైనర్‌తో నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సెక్టోరియల్ అ?ధికారులకు తెలియజేసి సహాయం పొందాలన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల ఉన్నారు. నాయకులు పాల్గొన్నారు.



# బియ్యం సేకరణకు కేంద్రం కోత

- తెలుగు రాష్ట్రాల పట్ల వివక్ష
- రెండు రాష్ట్రాల్లో తగ్గిన బియ్యం కొనుగోళ్లు
- తెలంగాణలో 28 , ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం తగ్గుదల
- దేశవ్యాప్తంగా ఏడుశాతం

న్యూఢిల్లీ: వాతావరణ అననుకూల పరిస్థితుల రీత్యా బియ్యం ఉత్పత్తి ఏటికేడు తగ్గుతోంది. దేశవ్యాప్తంగా బియ్యం ఉత్పత్తిలోనే వివిధ రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంటే.. పండిన ధాన్యాన్ని సేకరించడంలో కూడా కేంద్రం ఉత్తరాది రాష్ట్రాలకు, దక్షిణాది రాష్ట్రాలకు మధ్య వివక్ష చూపుతోంది. ప్రత్యేకించి తెలంగాణ, ఆంధ్రా రెండు తెలుగు రాష్ట్రాల్లో బియ్యం సేకరణకు కేంద్రం భారీగా కోత విధిస్తోంది. ఈ రెండు రాష్ట్రాల్లో బియ్యం కొనుగోళ్లలో కూడా భారీ వ్యత్యాసముంది. ఈ ఏడాదిలో తెలంగాణాలో 28 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం మేర కొనుగోలు పడి పోయిందని స్వయానా ఎఫ్‌సీఐ నివేదికే వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందనడానికి ఈ నివేదికే సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ ఏడాది బియ్యం సేకరణ విషయాలకొస్తే.. (2023-24 ఖరీఫ్ మార్కెట్ సీజన్ ప్రారంభమైన అక్టోబర్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31కి) 454 లక్షల టన్నులు మాత్రమే సేకరించినట్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) తెలిపింది. గతేడాది కంటే ఈ ఏడాది బియ్యం సేకరణ 7.3 శాతం తగ్గింది. గతేడాది 4 కోట్ల 90 లక్షల టన్నులు సేకరిస్తే ఈ ఏడాది టాప్‌గా 454 లక్షల టన్నులను మాత్రమే సేకరించినట్టు ఎఫ్‌సీఐ తెలిపింది. అయితే ప్రభుత్వం 52.5 మెట్రిక్ టన్నుల లక్ష్యంగా ఉంది.

గతేడాది 587 లక్షల టన్నులు సేకరించిన ఛత్తీస్‌గఢ్ ఈ ఏడాది తన లక్ష్యాన్ని మించి 782 లక్షల టన్నులు సేకరించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని బియ్యం కొనుగోళ్లను పరిశీలిస్తే.. పశ్చిమ బెంగాల్ బియ్యం ఉత్పత్తి గల ప్రధాన రాష్ట్రంగా ఉంటుంది. కాగా, గతేడాది 2 కోట్ల టన్నులు సేకరణ అయితే, ఈ ఏడాది కేవలం పది లక్షల



లోనికి టన్నులకు పడిపోయింది.

2022-23 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఖరీఫ్, రబీ, జైద్ సీజన్లలో కలిపి 56.87 మిలియన్ టన్నులను కొనుగోలు చేసింది. వ్యవసాయ ఆరోగ్యమంత్రిత్వశాఖ అంచనా ప్రకారం.. ఖరీఫ్, రబీ సీజన్లతో కలిపి గతేడాది కంటే ఈ ఏడాది ఒక శాతం తగ్గిందని అంచనా వేసింది. 2022-23లో 125.52 మిలియన్ టన్నులు ఉత్పత్తి కాగా 2023-24 (జూలై- జూన్) నాటికి 123.82 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. జైద్ (దాల్వా) సీజన్‌లో వచ్చే పంట ఉత్పత్తిని అంచనా వేయలేదు. 2022-23వ సంవత్సరంలో జైడ్ సీజన్లో సుమారు 10.24 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయింది. తెలంగాణాలో బియ్యం సేకరణ బాగా పడిపోయింది. 436 లక్షల టన్నులు నుంచి 317 లక్షల టన్నులకి పడిపోయింది. ఒడిశాలో కూడా బియ్యం ఉత్పత్తి బాగా తగ్గింది.

గతేడాది 4.42 మిలియన్ టన్నుల సేకరణ జరుగగా, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 3.95 మిలియన్ టన్నులు మాత్రమే సేకరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. కేంద్ర బియ్యం సేకరణ ముగిసేనాటికి ఏపీలో దాదాపు 36 శాతం తగ్గింది. గతేడాది 2.1 మిలియన్ టన్నులు సేకరించగా, ఈ ఏడాది 1.34 మిలియన్ టన్నులకి పడిపోయింది.

# అసలే సమ్మర్..ఆపై ఎన్నికల 'హీట్'

- తాగునీరే హాట్‌టాపిక్
- భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: అసలే ఎండా కాలం..ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలకే అదిరిపోయే ఎండలు దంచుతున్నాయి. ఆపైన పార్లమెంటు ఎన్నికల కాక రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత పెరగడానికి తోడవుతున్నది. వేసవి నేపథ్యంలో రాష్ట్రంలో అక్కడక్కడా చోటుచేసుకుంటున్న తాగునీటి ఇబ్బందులు ఎన్నికల్లో హాట్‌టాపిక్ మారుతున్నది. ఎండకాలానికి తోడు లోక్‌సభల ఎన్నికల వేడి సైతం ప్రజలు ఎదుర్కొవాల్సి వస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజూ 700 నుంచి 1000 గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తుతున్నది. రూ. 38,500 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ ప్రాజెక్టు ప్రజలకు శాశ్వత మంచినీటి పరిష్కారాన్ని చూపలేకపోయిందనే రాజకీయ వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుపై కూడా విజిలెన్స్ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. నివేదికను సైతం సర్కారుకు సంబంధిత శాఖ పంపింది. కేసీఆర్ నేతృత్వంలోని గత బీఆర్ఎస్ సర్కారు భగీరథ సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో 2045 సంవత్సరం తాగునీటి అవసరాలరీత్యా నిర్మిస్తున్నట్టు పేర్కొన్నది. ఈ పథకం ప్రారంభం నుంచే అనేక బాలారిష్టాలను ఎదుర్కొంటున్నది. ఇంకా ఆ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికల నేపథ్యంలో తాగునీటి ఎద్దడి ఎన్నికల ఎజెండాగా మారిపోయింది. ఇటీవల సూర్యాపేటలో జరిగిన ఎన్నికల సభలో కేసీఆర్ మాట్లాడుతూ ప్రజలకు మంచినీరు సైతం కాంగ్రెస్ సర్కారు అందించలేకపోతున్నదని విమర్శించిన సంగతి తెలిసిందే. ఇందుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ కేసీఆర్ విమర్శలు అర్థరహితమని కొట్టిపారేశారు. భగీరథ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు



జరిగాయనీ, అందుకే నీటిసరఫరాలో సమస్యలు వస్తున్నాయని చెప్పారు. అయినా యుద్ధప్రాతిపదికన లోపాలను సవరిస్తున్నామని అన్నారు. కాగా బీఆర్ఎస్ పైపులైన్ల నిర్మాణం కోసం చేసిన డిజైన్లల్లో లోపాలు ఉన్నట్టు ఇటీవల కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన విషయం విదితమే. ఈ తరహా పరిస్థితి ఆదిలాబాద్ జిల్లా కెరిమెరి ప్రాంతంలో ఉత్పన్నమైనట్టు సమాచారం. వెంటనే రూ. 60 కోట్లు మంజూరు చేసి పైపులైన్ల నిర్మాణం జరిగిన లోపాలను సవరించే పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లు, అన్నారం, సుందిళ్లలో చోటుచేసుకున్న లోపాల మూలం గా అక్కడున్న నీటినంతా కిందకు వదిలేయాల్సి వచ్చింది. తద్వారా రాష్ట్రంలోని ప్రధాన రిజర్వా యర్లపై ప్రభావం పడింది. దీంతో భూగర్భజలాలు అడుగంటాయి. తద్వారా తాగునీటి సమస్య తలెత్తుతున్నట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. అలాగే ఉష్ణోగ్రతలు సైతం భారీగా పెరుగు తున్నాయి. ఎండల వేడి ఇప్పటికే 39 డిగ్రీలకు చేరింది. ఆదిలాబాద్ ప్రాంతంలో ఇది మరింత అధికంగా 40 డిగ్రీలకుపైగా ఉన్నట్టు సమాచారం.

# గోస వినేదెవరు..?

- సమస్యల్ని పట్టించుకునే నాథుడేడి?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర ఆరోపణలు, వ్యక్తిగత దూషణలకే పరిమితం
- విమర్శల్లో కానరాని సహేతుకత

హైదరాబాద్: అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మధ్య నెలకొన్న వైరం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. చేసిన పనులు, చేస్తున్న పనులు, చేయాల్సిన పనుల గురించి కాకుండా వ్యక్తిగత విమర్శలకు ఆ రెండు పార్టీల నేతలు పదును పెడుతున్నారు. బీఆర్ఎస, కాంగ్రెస్ లీడర్ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సూటిపోటి మాటలు, ఘాటైన విమర్శల నేపథ్యంలో ఉద్వేగ భరితమైన వాతావరణం నెలకొంది. కొందరైతే ఏకంగా బూతుపురాణం అందుకుంటున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పీసీసీ అధ్యక్షులు కూడా అయిన సీఎం రేవంత్ రెడ్డిలు ఒకరి పై ఒకరు మాటలతో దాడి చేసుకుంటున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అని వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. రెండు పార్టీలకు చెందిన ప్రధాన నాయకులే పదునైన పరుష పదజాలాన్ని వాడుతుండటంతో ఎమ్మెల్యేలు సైతం వారినే అనుసరిస్తున్నారు. రానున్న కాషాయ ప్రమాదాన్ని పక్కన పెట్టి ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి.

తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడుస్తున్నప్పటికీ విభజన హామీలు పూర్తిగా అమలు కాలేదు. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటాలు, ప్రాజెక్టులకు జాతీయ హోదా, వివిధ పథకాల కేటాయింపులకు కేంద్రం మొండి చేయి చూపించింది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధుల వరదను పారిస్తున్న మోడీ సర్కార్ ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల వివక్షతను ప్రదర్శిస్తోంది. వీటిని జన బాహుళ్యంలోకి తీసుకెళ్లడంలో ఇరు పార్టీలు ఘోర వైఫల్యం చెందాయి. పార్లమెంట్ ఎన్నికలు లౌకిక, ప్రజాస్వామికవాదులకు పెను సవాల్ విసరనున్నాయి. గతం కంటే ఎక్కువ ఓటింగ్ శాతంతో పాటు సీట్లను సాధించాలనే పట్టుదలతో బీజేపీ పావులు కదుపుతోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**